


www.voodayam.com

Estd :1999

# వుదయం




మంగళవారం, డిసెంబర్ 02, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 282 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

# విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం
- గ్రామ సభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదు
- 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50 వేల కోట్లు ఖర్చు పెట్టాం
- ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి
- సీఎం చంద్రబాబు నాయుడు

**వుదయం, నల్లమాడు**


ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

### ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా..

గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50 వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65 లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం.

### అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చాం..

"మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చాం. చేసి చూపుతున్నాం. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారు" అని చంద్రబాబు తెలిపారు.





## మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్ డీకే శివకుమార్

**వుదయం, కర్ణాటక**

కర్ణాటక లో సీఎం మార్పు వివాదం ముదరడంతో ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకుని సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డికే శివకుమార్ మధ్య బ్రేక్‌ఫాస్ట్ మీట్ ఏర్పాటు చేసింది. ఆ మీటింగ్ ఎందుకు జరుపుకోవాల్సి వచ్చిందనే విషయాన్ని డీకే శివకుమార్ తాజాగా వెల్లడించారు. మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మీరు సిద్ధరామయ్యను ఎప్పుడు బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానిస్తున్నారు? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. అది తమ ఇద్దరికి సంబంధించిన విషయమని చెప్పారు. కాగా అధిష్టానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు అహ్వానించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు విషయంలో గత కొన్ని రోజుల నుంచి విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ తాజాగా స్పందించారు. సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి ముందుకు సాగుతున్నామని డీకే అన్నారు.

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

**వుదయం, తిరుపతి**

తిరుపతిలోని పలు హోటళ్లకు మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. హోటళ్ల యజమానులు పోలీసులకు సమాచారం అందించారు. కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హోటళ్లకు బెదిరింపు మెయిల్స్ రాగా అప్రమత్తమైన హోటళ్ల నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో హోటళ్ల వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. పోలీసులు హోటళ్లలో ఉన్న అనుమానితులను ప్రశ్నించారు. కొన్ని రోజుల క్రితం కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల, తిరుపతి దేవస్థానం, రైల్వే స్టేషన్‌కు బెదిరింపులు మెయిల్స్ రాగా తనిఖీలు చేశారు.

## తాళ్లవలసలో డయేరియా కేసుల నమోదుపై సీఎం ఆరా

**వుదయం, అమరావతి**



శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలసలో డయేరియా కేసుల నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. వృద్ధుడి మరణానికి కిడ్నీ సమస్య, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూరే కారణమని వైద్యారోగ్యశాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో బావి ద్వారా ఐదు కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని అధికారులు తెలిపారు. మరో రెండు చేతి పంపుల ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. గ్రామంలో నీటిని పరీక్షించగా.. కలుషితం కాదు.. సురక్షితమేనని తెలిసిందన్నారు. ముందుజాగ్రత్తగా బావి నీటి సరఫరాను నిలిపివేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే, పంచాయతీ ఆఫీసర్, ఎస్ఈ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. డిప్యూటీ డీఎం హెచ్‌వో, ఎపిడెమియాలజిస్టు గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సూచించారు. గ్రామస్థులకు సురక్షిత మంచినీరు అందించేలా చూడాలని, సమీప గ్రామాలపైనా దృష్టిసారించాలని ఆదేశించారు. తాళ్లవలసలో గత రెండు రోజులుగా సుమారు 8 మంది అతిసారం బారిన పడినట్లు వార్తలు వచ్చాయి. టెక్కలి జిల్లా అతిసార లక్షణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్పు చిన్నారావు (65) ఆదివారం సాయంత్రం మృతి చెందడంతో గ్రామస్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో సీఎం అక్కడి పరిస్థితులపై గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



## విశాఖ కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభం

**వుదయం, విశాఖపట్నం**

సుమారు రూ.7 కోట్ల నిధులతో విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. "ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశాం. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం" అని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. జర్మనీ నుంచి దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చు.

## తితిదే పరిధిలోని ఆలయాల్లోనూ తిరుమల తరహాలో అన్నప్రసాదాలు

**వుదయం, తిరుపతి (తితిదే)**



తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని ఆలయాల్లోనూ తిరుమలతరహాలో భక్తులకు అన్న ప్రసాదాలు అందించాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తితిదే పరిధిలోని ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈవో సమీక్షించారు. తితిదే పరిధిలోని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకి సంబంధించి అన్న ప్రసాదాలు తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అన్నప్రసాదాల పంపిణీ సవ్యంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయాల్లో ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న అన్న ప్రసాదాలపై రోజు వారీ నివేదికను తయారు చేయాలన్నారు. తితిదే ఉద్యోగుల్లో ఇప్పటికీ ఇతర మతాలకు చెందిన వారు ఉంటే వారిని గుర్తించి నివేదిక రూపొందించాలన్నారు. దేశవ్యాప్తంగా తితిదే పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు, ఇతర ఆలయాలకు, ఏయే ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి? ఎంత మంది అర్చకులను నియమించాలి? అనే అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. తితిదే పరిధిలోకి వచ్చిన ప్రతి ఆలయానికి సంబంధించి ప్రామాణిక నిర్వహణ ప్రక్రియ (ఎస్.ఓ.పి) రూపొందించి వచ్చే సమావేశంలో నివేదించాలన్నారు. శ్రీనివాస కల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌ను రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణానికి సంబంధించిన సమాచారం తెలుస్తుందని చెప్పారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీవేంకటేశ్వర ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 25 ఎకరాల్లో ఇప్పటికే ఉన్న ఆలయంతో పాటు, ఇకపై నిర్మించనున్న కల్యాణ కట్ట, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి, తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఈవో సూచించారు.

## తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తాం

### మంత్రి అనగాని సత్యప్రసాద్

**వుదయం, తిరుపతి ప్రతినిధి**



ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ అందిస్తున్న దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రెవెన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల జీవకోన 48, 49 వార్డులలో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో, స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీలతో కలిసి పాల్గొన్నారు.

### రాష్ట్రాన్ని మూడు జోన్లుగా..

విశాఖపట్నం జోన్, సెంట్రల్ జోన్, రాయలసీమ జోన్‌గా విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాయుడుపేట, సూళ్లూరుపేట వంటి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. తిరుపతి చుట్టుపక్కల నూతన టౌన్షిప్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, టూరిజం హబ్బులు ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం కూడా లభించినట్టు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు హ్యాపీ, హెల్తీ, వెల్తీ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో మొత్తం 2,62,108 మంది పెన్షన్లకు గాను 112 కోట్ల 69 లక్షల 33వేల 500 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి ప్రతి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, డి ఆర్ డి ఎ పిడి శోభన్ బాబు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే పనబాక లక్ష్మి, హస్తకళల ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, నాయి బ్రాహ్మణ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఊక విజయకుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కుమారి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత, దూది కుమారి, నరసింహాచారి, ఎస్.కె బాబు, నరేంద్ర, వరికుంట్ల నారాయణ, తహసీల్దార్. సురేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల నేపథ్యంలో..

## నెల్లూరులో మంత్రి ఆనం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్

**వుదయం, నెల్లూరు ప్రతినిధి**



నెల్లూరు జిల్లా తుఫాన్ ప్రత్యేక అధికారి, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చర్చించారు. సోమశిల, కండలేరు జలాశయాలు, సంగం, నెల్లూరు బ్యారేజ్ ల నీటి ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. జలాశయాల వద్ద ఎప్పటికప్పుడు నీటి పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. ఆత్మకూరు ప్రాంతాల్లో బీరాపేరు వాగు, బొగ్గేరు వాగులపై ప్రత్యేక నిఘా పై వాకబు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు, ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచనలు చేయడం జరిగింది . ప్రభుత్వపరంగా ఏ సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులకు తెలిపిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరాయంగా తుఫాను ప్రభావం పై నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రళయం వచ్చినా ఒకటో తేదీ పెన్షన్ ఆగదు

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**వుదయం, ఆత్మకూరు రూరల్ సంగం ప్రతినిధి**

సంగం మండలం లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గాంధీ జనసంఘం లో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఇన్ని అవాంతరాలు వచ్చినా ఎంత ప్రళయం వచ్చిన ఒకటే తేదీ పెన్షన్లు పంచడం అనేది ఖచ్చితంగా జరుగుతుందని ఆయన తెలియజేశారు. అలాగే పేదల సేవలో ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన సంఘం మండలం గాంధీ జన సంఘం లో అధికారులతో కలసి పర్యటించారు. వర్షం సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ ఇంటింటికి పోయి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అలాగే ప్రజల యొక్క యోగ క్షేమాలు తెలుసుకుంటూ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే గాంధీ జనసంఘంలో రూ.15 లక్షలు రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగింది.

## సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోకి ఆర్టీసీ సంఘాలు

**వుదయం అమరావతి**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే ఆర్టీసీ ఉద్యోగ సంఘాలను సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోకి తీసుకొచ్చింది. ఎన్ఎంయూఏ, ఎంప్లాయిస్ యూనియన్లను కౌన్సిల్‌లో చేరుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెండు ప్రధాన సంఘాలకు కౌన్సిల్‌లో సభ్యత్వం మంజూరు చేసింది.



# మెడికల్ పిజి పరీక్షా ఫలితాల్లో ఫీజియాలజీ, కమ్యూనిటీ మెడిషన్, ఫార్మాకాలజి విద్యార్థులకు స్టేట్స్ సెకండ్, థర్డ్ ర్యాంకులు.

**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పీజీ పరీక్షా ఫలితాల్లో కేయంసి విద్యార్థుల ప్రతిభ..**



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన మెడికల్ పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కర్నూల్ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్, ఫీజియాలజి, ఫార్మకాలజీ డిపార్ట్మెంట్ విద్యార్థులు స్టేట్ సెకండ్ అండ్ థర్డ్ ర్యాంకులు సాధించడం పట్ల మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ సదరు విభాగం విద్యార్థులను విభాగాధిపతులను అభినందించారు. తనను కలిసిన కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద, ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సుధారాణి, ఫార్మకాలజి విభాగాధిపతి డాక్టర్ రాజేష్ లను మంచి ఫలితాలు సాధించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ అరుణ, డాక్టర్ రేణుక, డా. డాక్టర్ రవి నాయక్, పుష్పలత, ప్రసన్న రాణి, నాగరాజు, ఫిజియాలజీ విభాగపు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు. డా. ఎలిజిబెత్ రాణి, డా. ఉమా మహేశ్వరి, డా లక్ష్మి, డా. సురేష్ బాబు, డా బాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.. ర్యాంకులు సాధించిన విద్యార్థులు కమ్యూనిటీ మేడిషన్ నుండి కొప్పోలు కీర్తన స్టేట్ సెకండ్ ర్యాంక్ (592 ) థియరీ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ఫిజియాలజీ విభాగం నుండి డా. డి.మౌనిక స్టేట్ సెకండ్ ర్యాంక్, డా.పి.యశ్వంత్ స్టేట్ థర్డ్ ర్యాంక్ ఫార్మకాలజీ విభాగం నుండి డా. ఆర్. ధారణి. స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించారు.. ఫిజియాలజీ విభాగంలో 0.3% తో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మిస్ అయిందని కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో రెండు మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు మిస్ అయిందని రాబోవు సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని అయా విభాగాధిపతులు పేర్కొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో..
- కడప ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి



కడప, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ లిప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 35, 14, 48, 5 వ డివిజన్లలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంపిణీ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు పెన్షన్ అందించి, వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ పెన్షన్ తక్షణమే పారదర్శకంగా అందజేయడం కూటమి ప్రభుత్వం చేపట్టిన ముఖ్య లక్షమన్నారు. ప్రతి డివిజన్ లో పెన్షన్ పంపిణీ సజావుగా కొనసాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇన్చార్జిలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు ఎమోషన్స్( భావోద్వేగాల) విషయంలో బ్యాలెన్స్ అవసరం..



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :వైద్య విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య పాత్ర ఎంతో ముఖ్యం మైనదని వారు భావోద్వేగాల విషయంలో బ్యాలెన్స్ గా వ్యవహరించాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గాలరీ గ్యాలరీలో నేషనల్ మెడికల్ కౌన్సిల్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆదేశాల మేరకు మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు ఎమోషన్స్ అసెస్మెంట్ ఇన్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్ " ఈజ్ " కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుల విషయం లో క్రమ పద్ధతిలో సిలబస్ పూర్తి చేసుకోవడం, ఏ రోజు సబ్జెక్టు ఆ రోజు పూర్తి చేసుకోవడం, మెంటార్స్ ను తరుచూ కలవడం అవసరమని తెలిపారు. వైద్య విద్యార్థులు మానసిక ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఏ చిన్నపాటి మానసిక సమస్యలు వచ్చినా వెంటనే మెంటార్స్ ను సంప్రదించాలని కా లేజి పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సైకియాట్రి విభాగవు అధిపతి డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు సైకియాట్రి విభాగం విభాగం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎటువంటి మానసిక ఆరోగ్య సమస్యలు, ఇబ్బందుల విషయంలో వెంటనే తమ విభాగాన్ని సంప్రదించాలని కోరారు. ఈజ్ మాస్టర్ ట్రైనర్ డా నెల్సన్ వినోద్ మోజెస్ విద్యార్థుల్లో తరచుగా వచ్చే మానసిక ఆరోగ్య ఇబ్బందులు, ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, ఆత్మహత్యల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ డాక్టర్ సోమశేఖర్ డాక్టర్ యతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఫీజు క్యారియర్లు

**సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి**

**స్థానిక ప్రజలు డిమాండ్**



పులివెందుల, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె పంచాయతీలోని నల్లపు రెడ్డి పల్లె గ్రామంలోని వసతి గృహాల సమీపంలో ప్రమాదకరంగా విద్యుత్ విద్యుత్ ఫీజు క్యారియర్లు ఉన్నాయి. విద్యుత్ స్టార్టర్ బాక్సులు కూడా అలాగే ఓపెన్ గా ఉన్నాయి. పక్కనే అంగన్వాడి కేంద్రం కూడా ఉంది అంగన్వాడి కేంద్రం లో పిల్లలు వాటర్ ప్లాంట్ వద్దకు వెళుతూ వస్తున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధితులు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పిచ్చి మొక్కలు మధ్య విద్యుత్ క్యారియర్లు స్టార్టర్ బాక్స్ కనిపించకుండా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఫీజు క్యారియర్లు స్టార్టర్ బాక్స్ ను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక ఫించన్లు

**లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**



ప్రొద్దుటూరు, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక ఫించన్లు అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 39,40 వ వార్డులలో లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 39 వార్డు టీడీపీ నాయకులు చెంగా సిద్దయ్య, బొర్రా రామాంజనేయులు, రాము, వరుణ్, వరదరాజులు, సోమా రవి, కన్నయ్య, శివ, సంజీవ రాయుడు తదితరులు, 40 వ వార్డు టీడీపీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, అంజనమ్మ, శిలివేరు వెంకటసుబ్బయ్య, బాబు, శీను, ప్రసాద్, లక్ష్మయ్య, రాము, హైమవతి, తిరుమలమ్మ, వెంకటలక్ష్మి, సుబ్బయ్య, నాగరత్నమ్మ, గంగులమ్మ తదితరులు పాల్గొని ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బొల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్ కమాల్ బాషా, రామలింగారెడ్డి, కామిశెట్టి బాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, జనసేన జిలాన్, మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, టీడీపీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజికుంట ఆంజనేయులు, మోతుకూరి వెంకటసుబ్బయ్య, పల్లా సురేష్, వద్ది ఓబులేసు, పొట్టిపాటి గంగాధర్, రాచమల్ల సీను, శివాలయం దేవస్థాన డైరెక్టర్ సోమా తిరుమలనాథ్, టీడీపీ పట్టణ కార్యదర్శి జయసింహ,నాగార్జున, వెలవలి ప్రతాప్ రెడ్డి,వెలవలి మౌలాలి, రామకృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో విద్యాతో పాటు వ్యాధులుపై కూడా అవగాహన కల్పించాలి..



నెల్లూరు డిసెంబర్ ఒకటవ తేదీ వుదయం ప్రతినిధి. భగవద్గీత ప్రచారకులు,అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు,బ్రహ్మశ్రీ రాధా మనోహర్ దాస్.చిన్నారులు విద్యాతో పాటు వ్యాధులుపై కూడా అవగాహన కల్పించాలని రాధా మనోహర్ దాస్ అన్నారు. సోమవారం, కొండాయపాలెం గేటు, శ్రీకృష్ణ ధ్యాన మందిరం ఆవరణమునందు గీతా వైభవ ట్రస్ట్, బ్లాక్ బోర్డ్ మిత్ర మండలి, శ్రీసాయి ధ్యాన మందిరం మరియు పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు (పియంపి) ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. ప్రకృతి వైపరీత్యాలు, పండుగలు, తిరునాళ్లు, జాతరలు జరిగినప్పుడు వారు చేస్తున్న ప్రాథమిక వైద్య సేవలు ప్రశంసనీయమన్నారు. విద్యా, వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావాలని ఆయన కోరారు. మేనేజింగ్ ట్రస్టీ, స్వర్ణ భారత్ ట్రస్ట్ శ్రీమతి ఇమ్మణి దీపావెంకట్ మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్య రక్షణ కొరకు పిఎంపి సంస్థ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీమతి దీప వెంకట్ ను, రాధా మనోహర్ ను బి.బి.యం.యం, పిఎంపి అసోసియేషన్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉచిత వైద్య శిబిరాన్ని గీతా ప్రబోధిక్ బ్రహ్మశ్రీ షేక్ నజీర్ భాషా గురూజీ ప్రారంభించి మాట్లాడుతూ నెల్లూరులో గీతా వైభవ్ ట్రస్టు, గీతా జయంతి సందర్భంగా గత మూడు సంవత్సరాల నుంచి బ్లాక్ బోర్డ్ మిత్రమండలి, పీఎంపీలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైనటువంటి మందులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంపి జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, బ్లాక్ బోర్డ్ మిత్ర మండలి అధ్యక్షులు నరసాపురం ప్రసాద్, సభ్యులు బైరి శంకర్రావు, హారిక, పర్వీన్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన పాణ్యం శాసన సభ్యురాలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :ఈ కార్యక్రమం లో ఏపీ ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ జి నాగముని,వార్డ్ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, కట్ట వెంకట రెడ్డి,వార్డ్ నాయకులు జగదీశ్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి,వసుంధర, భరత్ నాయక్,లక్ష్మణ్,బీజేపీ నాయకులు కొట్టే చెన్నయ్య,రామ్మోహన్ రెడ్డి,భార్గవ్,మరియు సచివాలయ ఉద్యోగులు ,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ సెంటర్ లో పనిచేసిన వారి సమస్యలు పరిష్కరించాలి

**సిఎంపీ, ఎంసీపీఐయు పార్టీల డిమాండ్**



కడప, డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) కుట్టు మిషన్ సెంటర్లో పనిచేస్తున్న ట్రైనింగ్ టీచర్ల మరియు శిక్షణ పొందిన స్టూడెంట్స్ సమస్యలు పరిష్కరించాలని సీఎం పి ఎం సిపిఐయు ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్దన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సిఎంపీ రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య ఎంసీపీ ఐయు పార్టీ జిల్లా నాయకుడు సిపి నాగేంద్ర కుమార్ లు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా కుట్టు మిషన్ సెంటర్ లో పనిచేస్తున్న ప్యాకర్స్ వారికి దాదాపుగా ఆరు నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటి సమస్య పరిష్కరించి శిక్షణ పొందిన వారికి మిషన్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రైనింగ్ టీచర్ లో జీతాలు లేక ఇబ్బంది పడతా ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్టుగా వ్యవహరిస్తూ ఉంది జీతాలు అని అడుగుతే ఇదిగో పడతాయి అదిగో పడతాయని దాదాపు ఆరు నెలలు దాటినా కానీ ఇప్పటివరకు పడడం లేదు తినడానికి తిండి లేక చాలా కాలం గడుస్తున్నా గాని ఇంతవరకు ఏ ఒక్కరిగానే మిషన్లు అందజేయకపోవడం చాలా దారుణమని ఇప్పటికైనా దయవుంచి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఇవ్వాలని కోరుతున్నాం లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ సెంటర్ ల టీచర్లు స్టూడెంట్స్ రమణమ్మ, మాధవి, లక్ష్మీదేవి, నాగజ్యోతి, అంకమ్మ, కృష్ణవేణి, నాగమణి, సుమలత, షేక్ నూర్జ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అంద చేయండి.



కర్నూలు, డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి : దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిజిఆర్ఎస్ లో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఫండుకు తనవంతుగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించారు. ప్రతి ఉద్యోగి , అధికారులు కూడా తమ వంతు గా ఆర్థికము గా సహకారం అందించాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ ఫండ్ కు విరాళాలు అందచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య , సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, తదితరులు పాల్గొన్నారు.

# చేజర్ల లో ఆదురుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ.



ఆత్మకూర్ రూరల్ చేజర్ల డిసెంబర్ ఒకటో తేదీ వుదయం ప్రతినిధి చేజర్ల మండల కేంద్రమైన చేజర్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు , రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు తాళ్ల గిరినాయుడు ఆదేశాలతో.టిడిపి సీనియర్ నాయకులు రాగి లక్ష్మీ నర్సారెడ్డి, ఉడతా పెంచలయ్య ,ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది అలాగే చేజర్ల మండలం. ఆదూరుపల్లి గ్రామంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అవ్వ తాతల లబ్ధిదారులకు వారి వారి ఇళ్ల దగ్గర పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ టిడిపి మండలాధ్యక్షుడు పటాన్ షానవాజ్ , చవలం జనార్ధన్ టిడిపి పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# మగాళ్లకు ఎక్కడా స్వేచ్ఛ లేదు, స్వతంత్రం లేదు.



ఆత్మకూరు డిసెంబర్ 1వ తేదీ వుదయం ప్రతినిధి ఈ ఉచిత బస్సు ఎఫెక్ట్ వల్ల మగాళ్లకు బస్సుల్లో గౌరవం లేకుండా పోతోంది.

ఏపీలో ఆర్టీసీ బస్సులో సీటు కోసం ప్రయాణికుడిని జుట్టు పట్టి కొట్టిన మహిళలు.

తుని – నర్సీపట్నం ఆర్టీసి బస్సులో ఘటన జరిగింది.

సీటులో ప్రయాణికుడు కూర్చోవడంతో మహిళ దాడి చేయడం జరిగింది. ఇలా ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మగాళ్లు డబ్బులు ఇచ్చే టికెట్లు కొంటూ కూడా బస్సు సీట్ లో కూర్చునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయింది. అంత ఆడవారు పెత్తనమేనని మగాళ్లు వాపోతున్నారు.

# అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దు'



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దని, ఫిర్యాదు ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ వార్డులకు సంబంధించి 23 అర్జీలు కమిషనర్ స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఇంచార్జీ సివి బి.వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తత అవసరం

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత

కడప, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనతో సమాజాన్ని చైతన్యవంతం చేయాలని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ ఎస్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు.తెలుగు వేమన విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం యూనిట్ -4 ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, పర్యవసానాల గురించి అవగాహన కల్పించారు. యువత విలువలతో జీవిస్తూ ప్రజలను కూడా మంచి మార్గంలో తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మనం జాగ్రత్తగా ఉంటామన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, వ్యాధిగ్రస్తుల పట్ల ద్వేష భావాలు ఉండకూడదన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించిన ఇంతియాజ్ అహ్మద్ ను అభినందించారు. పబ్లిక్ రిలేషన్షియల్ డైరెక్టర్ డాక్టర్ పి సరిత , సైకాలజీ శాఖ సహా ఆచార్యులు డాక్టర్ వి లాజర్ మాట్లాడుతూ వ్యాధుల పట్ల అవగాహనతో వాలంటీర్లు సమాజం లోకి వెళ్లినప్పుడు ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం ఇంతియాజ్ అహ్మద్ ను సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వాలంటీర్లు




పాల్గొన్నారు. వైవియూలో ఎయిడ్స్ వ్యాధి అవగాహన పోస్టర్ ఆవిష్కరణ యోగివేమన విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ బ్లాక్ లో జాతీయ సేవా పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శివాజి నగర్ లో ఎయిడ్స్ అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. వాలంటీర్లు, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పోస్టర్లతో అవగాహన కల్పించారు. గోడలకు పోస్టర్లు అంటించారు.ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు పూర్తి అవగాహనతో ఉండాలని వాలంటీర్లు వివరించారు.

# ఎంఈఓ లను బదిలీ చేయాలి

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వినతి

## పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :జిల్లాలోని వివిధ మండలాల్లో అనేక సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్న ఎంఈఓ లను బదిలీలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ అన్నారు.కర్నూల్ నగరంలో కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో మండల శాఖ అధికారులు ఐదు సంవత్సరాల నుంచి 8 సంవత్సరాల వరకు కొనసాగడం కోసమేరుపు అని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లను తనిఖీలు చేయడం లేదు. స్కూళ్లపై ఫిర్యాదు చేస్తే తూతు మంత్రంగా విచారణ చేసి అర్జీలను చెత్తబుట్ట లో వేస్తున్నారనీ అన్నారు. అదేవిధంగా జిల్లాలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదు. పాఠశాలలో వంటశాల శుభ్రంగా ఉంచడం లేదు. గుడ్డు, చిక్కీలు, అరటిపండ్లు నాణ్యత లేకుండా నాసిరకంగా ఇస్తున్నారని అన్నారు. జిల్లా, మండల విద్యాధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి విద్యార్థులు కడుపులు కొడుతున్నారని అన్నారు. కావున మధ్యాహ్న భోజన పథకం పౌష్టికాహారం అందించి జిల్లాలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు హరికృష్ణ,అస్లం తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ పిజి పరీక్షా ఫలితాల్లో ఫీజియాలజీ, కమ్యూనిటీ మెడిషన్, ఫార్మాకాలజి విద్యార్థులకు స్టేట్స్ సెకండ్, థర్డ్ ర్యాంకులు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పీజీ పరీక్షా ఫలితాల్లో కేయంసి విద్యార్థుల ప్రతిభ..



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన మెడికల్ పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కర్నూల్ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్, ఫీజియాలజి, ఫార్మకాలజీ డిపార్ట్మెంట్ విద్యార్థులు స్టేట్ సెకండ్ అండ్ థర్డ్ ర్యాంకులు సాధించడం పట్ల మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ సదరు విభాగం విద్యార్థులను విభాగాధిపతులను అభినందించారు. తనను కలిసిన కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద, ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సుధారాణి, ఫార్మకాలజి విభాగాధిపతి డాక్టర్ రాజేష్ లను మంచి ఫలితాలు సాధించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ అరుణ, డాక్టర్ రేణుక, డా. డాక్టర్ రవి నాయక్, పుష్పలత, ప్రసన్న రాణి, నాగరాజు, ఫిజియాలజీ విభాగపు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు. డా. ఎలిజిబెత్ రాణి, డా. ఉమా మహేశ్వరి, డా లక్ష్మి, డా . తులసి డా. సురేష్ బాబు, డా బాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.. ర్యాంకులు సాధించిన విద్యార్థులు కమ్యూనిటీ మేడిషన్ నుండి కొప్పోలు కీర్తన స్టేట్ సెకండ్ ర్యాంక్ (592 ) థియరీ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ఫిజియాలజీ విభాగం నుండి డా. డి.మౌనిక స్టేట్ సెకండ్ ర్యాంక్, డా.పి.యశ్వంత్ స్టేట్ థర్డ్ ర్యాంక్ ఫార్మకాలజీ విభాగం నుండి డా. ఆర్. ధారణి. స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించారు.. ఫిజియాలజీ విభాగంలో 0.3% తో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మిస్ అయిందని కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో రెండు మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు మిస్ అయిందని రాబోవు సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని అయా విభాగాధిపతులు పేర్కొన్నారు.

# ఏ బి సి క్వార్టర్స్ ను ఖాళీ చేయించే అంశాన్ని విరమించుకోవాలి,,,సిపిఐ




కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి: సోమవారం స్పందన కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు జగన్నాథం నగర సహాయ కార్యదర్శులు డి శ్రీనివాసరావు మహేష్ నగర కార్యవర్గ సభ్యులు విసనగర కార్యవర్గ సభ్యులు బిసన్న భద్ర కుమార్ జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు గిడ్డయ్య మాట్లాడుతూకర్నూల్ నగరం రాజధాని గా ఏర్పడినప్పుడు ఉద్యోగస్తుల కోసం నిర్మించినటువంటి ఏబీసీ క్వార్టర్స్ ను ఇప్పుడు అక్కడ ఉన్నటువంటి ఉద్యోగస్తులను ఖాళీ చేయించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ హైకోర్టు బెంచ్ ని అక్కడ నిర్మించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్యలు పొల్యూషన్ సమస్య ఏర్పడతాయని కావున కర్నూలు నగరానికి దగ్గర్లో ఉన్న జగన్నాథ్ గట్టు ట్రిబుల్ ఐటీ కాలేజీ ఏరియాలో ప్రభుత్వ స్థలం దండిగా ఉన్నది కావున అక్కడ నిర్మించడం ద్వారా నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తప్పుతుంది అలాగే పొల్యూషన్ సమస్య కూడా తగ్గుతుంది నగరం బయట హైకోర్టు బెంచి బయట నిర్మించడం ద్వారా నగరం విస్తరించడానికిఎక్కువగా అవకాశం ఉన్నది కావున ఆలోచన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )గా కలెక్టర్ కోరడం జరిగినది ఏబీసీ క్వార్టర్స్ లో నివసిస్తున్న ఉద్యోగస్తులకు ప్రత్యన్యాయం చూపించాలని వారి జీతం నుండి హౌస్ రెంట్ ( హెచ్ ఆర్)కట్ అవుతా ఉంది అలాంటి ఉద్యోగులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండగా కరెంటు కట్ చేయడం మంచినీళ్లు ఇవ్వకుండా ఆపివేయడం చాలా బాధాకరమైన విషయమని స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు కావస్తున్న ఇప్పటికీ ఉద్యోగస్తులకు ఉన్నటువంటి హక్కులను హరిస్తూ వారి పైన దౌర్జన్యానికి దిగడం చాలా బాధాకరం ఒకవేళ ఏబీసీ క్వార్టర్స్ లో ప్రైవేట్ వ్యక్తులు ఉన్నారని వారిని కాళీ చేయించాలని ప్రయత్నం మంచిదే కానీ వారుకి కూడా ఎవరో ఒక అధికారి సహకారంతో అక్కడ చేరడం జరిగినది అలాంటివారికి ఏప్రిల్ నెల దాకా అవకాశం ఇవ్వాలని తర్వాత ఖాళీ చేయించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం ఏబీసీ క్వార్టర్స్ ఖాళీ చేయించాలనుకుంటే ఉద్యోగస్తులందరికీ ప్రత్యామ్నాయంగా ఏ క్యాంపు క్వార్టర్స్ లో నూతన భవనాలను నిర్మించిన వారికి వసతి కల్పించిన తర్వాత బి క్యాంపు సి క్యాంపు క్వార్టర్స్ ను ఖాళీ చేయించాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాము.

# సబ్సిడీ ఇవ్వడానికి లంచం అడుగుతున్న ఇండస్ఇండ్ బ్యాంక్ మేనేజర్, లీగల్ హెడ్ లపై చర్యలు తీసుకోవాలి



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :దళిత యువకులను మానసిక క్షోభకు గురిచేస్తూ కట్టాల్సిన డబ్బులను మొత్తం కట్టినా ప్రభుత్వం నుండి పడిన సబ్సిడీని ఇవ్వడానికి రెండు లక్షలు లంచం అడుగుతున్న ఇండస్ఇండ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకాంతరెడ్డి, లీగల్ టీం హెడ్ చైతన్య రమణ లపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం భాస్కర్, జిల్లా నాయకులు రాజ్ కుమార్, లక్ష్మీనారాయణ, సురేష్, రోజా లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరిని కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ 54 లక్షల 68 వేలు విలువ చేసే జెసిబి 140 హిటాచి ని 12 లక్షల 50 వేలు డౌన్ పేమెంట్ చెల్లించి తీసుకోవడంతోపాటు కంతుల వారిగా 30 లక్షలు చెల్లించి రెండు నెలల కంతు చెల్లించని పాపానికి దళితులు కూడా బండ్లు పెట్టుకుని వ్యాపారం చేస్తారా అంటూ మానసికంగా వేధించారన్నారు. 20 లక్షల 47 వేలు సబ్సిడీ వచ్చేది ఉంది కదా అని వేడుకున్నా నెల రోజులు బండి నడవకుండా ఆపి, ఆగిపోయిన కంతే కాదు మొత్తం కట్టి క్లియర్ చేస్తే తప్ప బండి ఇవ్వము, సబ్సిడీ కూడా ఆపుతామంటూ బెదిరించారన్నారు. ఉన్న ఇల్లు అమ్మి, వడ్డీకి తెచ్చి మొత్తం అప్పు క్లియర్ చేశాక, ప్రభుత్వం నుండి మొదటి దపాగా పడ్డ 4 లక్షల సబ్సిడీని ఇవ్వండి అని అడిగితే చెరో లక్ష లాగా రెండు లక్షలు లంచం ఇస్తేనే 4 లక్షలు ఇస్తామంటూ లక్ష్మీకాంతరెడ్డి చైతన్య రమణలు ఇబ్బంది పెడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ లీడ్ బ్యాంకు మేనేజర్ కు తను సెల్ఫోన్ ద్వారా అర్జీని పంపి మాట్లాడి సమస్యను పరిష్కరించమని లీడ్ బ్యాంకు నుండి వచ్చిన అధికారికి ఆదేశించారు. కార్యక్రమంలో బాధిత యువకులు రవికుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కమిషనర్ రవిచంద్రా రెడ్డి ప్రవర్తించిన తీరు సక్రమంగా లేదు

## కమిషనర్ అవగాహన రాహిత్యం తోనే కౌన్సిల్ సక్రమంగా జరగడం లేదు

## రిజిస్టర్ ఆఫీసు కోసం అవసరమైతే రెవిన్యూ స్థలాన్ని కేటాయించాలి

## మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) కమిషనర్ అవగాహన రాహిత్యం తోనే కౌన్సిల్ సక్రమంగా జరగడం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో వారు విలేఖరుల గమనించాలన్నారు. ఆ అజెండాలో కృడా బడ్జెట్ గురించి ప్రస్తావించలేదని కేవలం గత అక్టోబరు నెలలో ఆదాయ, వ్యయాలనే ప్రస్తావించారని స్పష్టం చేశారు. కేవలం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు నంద్యాల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని మున్సిపల్ పెట్రోల్ బంక్ ప్రక్కన గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలం దాదాపు 40 కోట్ల రూపాయలు విలువ చేస్తుందని, ఈ స్థలాన్ని ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా రిజిస్టర్ ఆఫీసుకు ధారాదత్తం చేయాలని ఎమ్మెల్యే చూస్తున్నారని వివరించారు. ఈ అంశం ఇటీవలి కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అజెండా లో 3వ అంశం అని తెలిపారు. గతంలో కూడా ఈ స్థలం వెనుక వైపున ప్రస్తుతం ఇస్కాన్ మందిరం వున్న మున్సిపల్ స్థలం దాదాపు 1.15 ఎకరాల విస్తీర్ణంలో వుందని, జూటూరు కళాక్షేత్రం నడిచేదని, ఈ స్థలాన్ని కూడా గతంలో ఇదే వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే గా వుండి తాము నిర్వహించలేమని టిటిడి వారికి అప్పగించారని, ఈ విధంగా ప్రజలకు సంబంధించిన మున్సిపల్ ఆస్తిని ఇతరులకు కేటాయించడం వలన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం కూడా గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలంలో రూములు ఏర్పాటు చేసి లీజ్ కు ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. రిజిస్టర్ ఆఫీసుకు కావాలంటే రెవిన్యూ స్థలాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, వైసీపీ యువ నాయకులు మోడెం సందీప్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ..ప్రిన్సిపల్ డాక్టర్. కె. రత్న మాణిక్యం

వి ఆర్ పురం (చింతూరు), డిసెంబర్ 1 వర్షం న్యూస్.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ సోమవారం స్థానిక చింతూరు ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్ల కార్డ్స్, నినాదాలతో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ, చింతూరు మోటు జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు 1988 నుండి డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ డే గా పాటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవి సోకిన వారిపట్ల ఎటువంటి వివక్ష చూపకుండా ఆదరించాలన్నారు. గ్రామ స్థాయిలో హెచ్ఐవి రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్ శేఖర్ మాట్లాడుతూ ఎ.ఆర్.టి కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులు చికిత్స పొందవచ్చునన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎమ్. నాగమోహన్ రావు మాట్లాడుతూ వివాహేతర సంబంధాలు, వాడిన సూదులు చిరంజీవిలు వాడటం వ్యాధిగ్రస్తుల నుండి రక్తమార్పిడి ద్వారా ఎక్కువగా హెచ్ఐవి వ్యాపిస్తుందన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్, వక్తృత్వం, రంగోలి పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెమెంటోస్ ప్రదానం చేసి అభినందించ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్, డా. వై. పద్మ, డా. కె. శకుంతల, జి. హారతి,ఆర్. మౌనిక, ఎన్. ఆనంద్, లక్ష్మీ ప్రసన్న, కీర్తి, కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు, బృణ హత్యలు చేస్తున్న మనం హాస్పిటల్ ను సీజ్ చేయాలి:డి వై ఎఫ్ ఐ



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :సోమవారం డివైఎఫ్ఐ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా స్పెషల్ కలెక్టర్ అనురాధ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ నగర కార్యదర్శి హుస్సేన్ భాష మాట్లాడుతూ మనం హాస్పటల్ యాజమాన్యం ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు,బృణ హత్యలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విధంగా చేయడం చట్టరీత్యా చాలా పెద్ద నేరమని,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేసి మనం హాస్పిటల్ ను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కర్నూలు నగరంలో లింగ నిర్ధారణ,బృణ హత్యలు చేస్తున్న హాస్పిటల్స్ ను గుర్తించి వారిపై చట్టపరయమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నగర నాయకులు ఇమ్రాన్,విజయ్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కడపలోనే ఒంటిమిట్ట, సిద్ధవటం ఉంచాలని సీఎంను కోరతా

## టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం పై సీఎం చంద్రబాబును కలిసి కడప జిల్లాలోనే ఆ మండలాలను ఉంచాలని కోరతానని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం టిడిపి నాయకుల తో కలిసి శ్రీనివాసరెడ్డి సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ ను కలిసి కడపలోనే ఆ మండలాలను ఉంచాలని వినతి ద్వారా తెలిపారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం జిల్లాలను రాజకీయ ప్రయోజనాల కోసం విడగొట్టిందని, ఈ ప్రభుత్వం ప్రజల మనోభావాలు గుర్తించి, శాస్త్రీయ పద్ధతిలో మదనపల్లెను ఇలాగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు అన్నమయ్య జిల్లాలో కలపటం వల్ల ప్రజలు వారి వారి సమస్యలపై రాయచోటికి వెళ్లాలంటే వ్యయ ప్రయాసాలు తప్పవని, కడప అయితే ఏడు కిలోమీటర్లు ఉన్నందున సౌకర్యంగా ఉంటుందని చెప్పారు.

ప్రజాశక్తి (logo)



## ప్రజాశక్తి సంపాదకీయం

# పంచాయతీ ఎన్నికలతోనే ప్రజాస్వామ్య విజయం

మన దేశంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నా స్థానిక అవసరాలు గుర్తించి ఆ సమస్యలకు పరిష్కారం కనుగొనే అవగాహన, కానీ సమయం గానీ వాటికి ఉండవు. స్థానిక సమస్యలు ఒక ప్రాంతంలో ఒక్కో రకంగా ఉంటాయి.. ఈ స్థానిక సమస్యలను, అవసరాలను తీర్చడంలో స్థానిక ప్రభుత్వాలు ప్రముఖమైన పాత్రను పోషిస్తాయి. ప్రజాస్వామ్య విజయం అధికార వికేంద్రీకరణపై ఆధారపడి ఉంటుంది. అధికార వికేంద్రీకరణకు స్థానిక ప్రభుత్వాలు ఉపకరిస్తాయి. మనదేశంలోని స్థానిక సంస్థలను ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. అవి గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు, పట్టణ, నగర స్థానిక ప్రభుత్వాలు.. మూడంచెల గ్రామ పంచాయతీ వ్యవస్థ గ్రామీణ స్థానిక ప్రభుత్వ సంస్థలకు ఉదాహరణ. పట్టణాలలోని మున్సిపా లిటీలు, నగరాల్లోని నగర పాలక సంస్థలు పట్టణాలు ఈ వ్యవస్థ కిందకి వస్తాయి. గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లతో కూడిన మూడంచెల గ్రామీణ స్థానిక ప్రభుత్వ సంస్థల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడిన బల్వంతరాయ్ మెహతా కమిటీ 1957 సిఫాస్సు చేయడం జరిగింది. ఈ సిఫార్సులను అనుసరించి రాజస్థాన్ ప్రభుత్వం 1957 అక్టోబర్ 2న మొట్టమొదటిగా పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1959లో అక్టోబర్ 11వ తేదీన పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టంది. ఆ తర్వాత అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత రాష్ట్రాలు పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టాయి. 1977లో అశోక్ మెహతా కమిటీ గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్తులతో కూడిన రెండంచెల స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ పంచాయతీల ద్వారా సాధించాలన్న జాతిపిత మహాత్మాగాంధీ ఆశయం. ఈనాడు నగరీకరణ పెరిగినప్పటికీ ఇంకా సుమారు 95 కోట్ల మంది భారతీయులు గ్రామాల్లో నివసిస్తున్నారు. వీరిలో సుమారు 45% మంది ప్రజలు వ్యవసాయం చేస్తున్నారు. ఈ కారణంగా గ్రామీణ ప్రభుత్వాలైన పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రాముఖ్యం ఉంది. పంచాయతీ రాజ్ అంశం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో చేర్చడం జరిగింది. ఆదేశిక సూత్రాలలోని అంశాలను ప్రభుత్వాలు విధిగా పాటించాలన్న నియమం లేదు. ఈ కారణంగా మన దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కొంత నిరాదరణకు గురైంది. 1992 సంవత్సరంలో అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించి జవసత్వాలను ఇచ్చింది. 73వ రాజ్యాంగ సవరణను అనుసరించి ప్రతి గ్రామ పంచాయతీలో అనివార్యంగా గ్రామసభ సమావే శాలను సంవత్సరంలో కనీసం రెండు సార్లు నిర్వహించాలి. గ్రామంలోని ఓటర్లందరూ గ్రామ సభలో సభ్యులు.. గ్రామసభ, గ్రామస్థాయి శాసనసభ వలె పని చేయాలి. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధిదారుల ఎంపికలో ఈ సభ ప్రధాన పాత్రను పోషిస్తుంది. అయితే, దురదృష్టవశాత్తు ఈ గ్రామ సభ సమావేశాలు మొక్కుబడిగా మారాయి అన్న విమర్శ ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలతో పాటు 539 మండల ప్రజా పరిషత్‌ల పాలక వర్గ గడువు 2024 ఫిబ్రవరి 1తో ముగిసినా స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అంశం పెండింగ్‌లో ఉన్న కారణంగా పంచాయతీ ఎన్నికల అంశం కొంత గందరగోళానికి గురైంది. పంచాయతీ రాజ్ వ్యవస్థకు ఎన్నికలు నిర్వహించని కారణంగా ఆ సంస్థలు పూర్తిగా అధికారాలు అధికారుల చేతుల్లోకి వెళ్లాయి. ఈ కారణంగా గ్రామీణులు ప్రజా ఆరోగ్యం, తాగు నీరు, పారిశుధ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. స్థానిక సంస్థలకు పాలక వర్గాలు లేక పోవడం వలన గత 20 నెలలుగా కేంద్రం నుండి రావాల్సిన ?3000 కోట్లు నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామీణ అభివృద్ధి నిధులు లేక సమస్యలు ఎదుర్కొంటోంది. తెలంగాణ హైకోర్టు 42% బీసీ రిజర్వేషన్‌పై తన తీర్పును వెలువరించింది. ఈ తీర్పు వల్ల కొత్త రిజర్వేషన్ విధానం అమలులోకి రాకపోవడంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పాత రిజర్వేషన్ ప్రకారం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక మరో ముఖ్య విషయం.. పంచాయతీ ఎన్నికలు మార్చి నెలాఖరు కంటే ముందు నిర్వహించకపోతే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన? 3,000 కోట్ల నిధులు నిలిచిపోయే అవకాశం ఉంది. అంటే, రాష్ట్రానికి లభించాల్సిన నిధులు వినియోగానికి అనర్హం కావడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్‌ను త్వరితగతిన విడుదల చేసింది.

# బాలబానిసత్వానికి అడ్డుకట్టపడేనా!

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథ మిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది.

ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

రామకిష్టయ్యసంగన భట్ల

# కాలుష్యం మానవ మనుగడకు సవాలే!



సరిగ్గా 40 ఏళ్ల క్రితం 1984 డిసెంబర్ 2న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో ఒక ఫ్యాక్టరీలో నుంచి వెలువడిన విష వాయువులు వేలాది మంది ప్రాణాలను క్షణాలలో బలి గొన్నాయి. ఈ ఘోర కలిని అందరూ గుర్తుంచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 2ను 'జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం'గా ప్రకటించింది. 1984 డిసెంబర్ 2న అర్ధరాత్రి సమయంలో భోపాల్ నగరం గాఢ నిద్రలో ఉన్న సమయంలో 41 టన్నుల మిథైల్ ఐసోసైనేట్ అనే విష వాయువు లీక్ కావడం వలన నిమిషాల వ్యవధి లోనే 2259 మంది అమాయక ప్రజలు మరణించారు. మరో 72 గంటల్లో 3487 మంది అసువులు బాశారు. అనంతరం ఈ దుర్ఘటన వల్ల 8 నుంచి 10 వేల మంది, మొత్తంగా 25,000 మంది ఈ గ్యాస్ లీకేజీ వలన ఉత్పన్నమైన పరిణామాలతో మరణించినట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. అంతే కాకుండా పరోక్షంగా 500,000 పైగా ప్రజలు ఈ దుర్ఘటన వలన ఏర్పడిన అనారోగ్యాల బారిన పడ్డారు. ఇది ప్రపంచం లోనే అతిపెద్ద పారిశ్రామిక కాలుష్య ఘోరకలి. దీని కారణంగా కొందరుఇంకా చికిత్సలు పొందు తూనే ఉన్నారు. ప్రపంచ విషయానికి వస్తే యునైటెడ్ కింగ్డం చరిత్రలో అత్యంత భయంకరమైన కాలుష్య సంఘటన లండన్ పై డిసెంబరు 4 1952 న ఏర్పడిన మహా స్మోగ్ రూపంలో జరిగింది. కేవలం 6 రోజులలో 4000 మంది చని పోయారు, తరువాతి మాసాలలో 8000 చని పోయారు.1979 లో యు ఎస్ ఎస్ ఆర్ లోని స్వేర్డ్ లోవ్స్క్ దగ్గర ఒక బయలాజికల్ ఆయుధాలను తయారు చేసే లాబొరేటరీలో జరిగిన ప్రమాదం లో లీక్ అయిన ఆంత్రాక్స్ స్పోర్ల వలన వందలమంది సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికాలో నేటి వరకు అతి పెద్ద కాలుష్య ప్రమాదము 1948 సంవత్సరం అక్టోబరు చివర్లో దోనోర, పెనన్ పెనన్ సిల్ వెనియా లో జరిగింది. దీనివలన మొత్తం 20 మంది మృతిచెందగా 7000 పైగా క్షత గాత్రులయ్యారు. పరిశ్రమల నుంచి, వాహనాల నుంచి వచ్చే వ్యర్థాలు గాలిని, నీటిని, భూమిని, అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవి. కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరిగి పోతున్నది. భూగోళం అగ్నిగోళంగా మారు తోంది. ప్రస్తుతం ఉన్న రీతిలోనే వాతావరణ కాలుష్యం పెరిగితే ఈ శతాబ్దపు అంతానికి భూ తాపం 3.5 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగి ప్రళయ విలయాలు సంభవించి జీవుల మనుగడ కష్టమవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పరిసరాల కాలుష్యం నేడు మనిషి మనుగడకే ప్రమాదం కలిగించే స్థాయికి చేరుకున్నది. వాయు కాలుష్యములు ఎక్కువగా ఉన్న ప్రపంచ పట్టణాలలోని పిల్లలు ఉబ్బసం, నిమోనియా, ఇతర శ్వాసకోస సంబంధమైన జబ్బుల బారిన పడే అవకాశాలు ఎక్కువ. వాయు కాలుష్యం సామాన్యముగా జనసాంద్రత అధికంగా కలిగిన మహా నగరాలలో, ముఖ్యముగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఎక్కడైతే పర్యావరణ నియమ నిబంధనలు అమలులో లేవో లేక నామమాత్రంగా వున్నాయో, అక్కడ కూడు కొంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా జన సాంద్రత అధికంగా కలిగిన ప్రదేశాలలో కాలుష్యం అనారోగ్య కరమైన స్థాయిలలో ఉంటుంది.వాయుకాలుష్యం, నీటి కాలుష్యం, భూ కాలుష్యం, ధ్వని కాలుష్యం, సముద్ర కాలుష్యం, ఉష్ణ కాలుష్యం, వ్యర్థ ఘన పదార్థాల కాలుష్యం, రేడియో ధార్మిక కాలుష్యం తదితరాలు కూడా కాలుష్య కారకాలు. కాలుష్య కారకాలు ఉత్పన్నమగు విధానాలు ప్రకారం రెండు రకములుగా విభజించవచ్చు – ప్రాథమిక లేదా ద్వితీయ రకాలు. సాధారణంగా ప్రాథమిక కాలుష్య కారకాలు ఏదైనా పక్రియ నుండి నేరుగా ఉత్పన్నమైయ్యే పదార్థాలు. ఉదాహరణకు అగ్ని పర్వతముల నుండి వచ్చే బూడిద, మోటారు వాహనముల నుండి వచ్చే కార్బన్ మోనాక్సైడ్ లేక ఫ్యాక్టరీ ల నుండి వచ్చే సల్ఫర్ డై ఆక్సైడ్ లాంటివి.

ద్వితీయ రకపు కాలుష్య కారకాలు నేరుగా ఉత్పన్నం కావు. ప్రాథమిక కాలుష్య కారకాలు చర్యలకు లోనవ్వడం వల్ల లేక వాయువులో కలిసినందు వల్ల ద్వితీయ కాలుష్య కారకాలు ఏర్పడుతాయి. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దు ష్ప్రభావాలను తగ్గించ టానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య భూతాన్ని తరిమి వేయడానికి పలు చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నాయి.భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో ''వాయు కాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఇంకా 1986వ సంవత్సరంలో ''పర్యా వరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విష వాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణం లోకి వదలాలి. అంతేకాక ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణు రియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజిం చింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపు వర్గంగా వర్గీకరించింది. తెలంగాణ లోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది.

అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది.

# హరిత భవిష్యత్తుకు సుస్థిర జీవనశైలి

02 డిసెంబర్ 1984 రాత్రి భోపాల్ సమీప యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ నుంచి లీక్ అయిన అత్యంత ప్రమాదకర మీథైల్ ఐసోసయనేట్ వాయువు పేల్చడంతో దాదాపు 5.6 లక్షల సమీప ప్రాంత అమాయక ప్రజలు తీవ్రంగా ప్రభావితం కావడం. అందులో కనీసం 3,787 మంది ప్రాణాలు కోల్పోవడం కూడా జరిగింది. ప్రపంచంలోనే అతి పెద్ద పారిశ్రామిక విపత్తుగా ఈ దుర్ఘటనను గుర్తించడం జరిగింది. ఈ అత్యంత విషాదకర విపత్తుకు వ్యతిరేకంగా కాలుష్య నియంత్రణ ప్రయత్నాలకు చేయూతనిస్తూ, ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున ''జాతీయ/ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవం (నేషనల్/వరల్డ్ పొల్యూషన్ కంట్రోల్ డే)'' పాటించుట ఆనవాయితీగా మారింది. నేటికీ మహానగరాలతో పాటు ఇతర పట్టణాల ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంతాలు కూడా కాలుష్య కోరల్లో చిక్కి ఊపిరాడకుండా బతుకులు ఈడుస్తున్నారు. 2025 జాతీయ/ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవం ఇతివృత్తంగా ''సుస్థిర జీవనవిధానంతో హరిత భవిష్యత్తు (సస్టేనబుల్ లివింగ్ ఫర్ ఏ గ్రీనర్ ఫ్యూచర్)'' అను అంశాన్ని తీసుకోవడం జరిగింది. జీవకోటి ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థలకు హాని కలిగించే ప్రమాదకర పదార్థాలను నేల, నీరు లేదా గాలిలోకి విడుదల కావడాన్ని కాలుష్యం అని పిలుస్తాం. కాలుష్య కట్టడి మన ఇంటిలోంచి మాత్రమే ప్రారంభం కావాలి. కాలుష్య వ్యాప్తికి మనం కారణం కాకుండా జాగ్రత్త పడాలి. నేటి విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులకు గాలి, నేల, నీటి, శబ్ద కాలుష్యాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు వాటిని తగ్గించేలా మార్గాలను కూడా వివరించడం జరుగుతుంది. మనకు అందుబాటులో ఉన్న ఉత్తమ మార్గాలను పాటిస్తూ సురక్షితంగా, అర్థవంతంగా జీవించడం నేర్చుకోవాలి. మన నిత్య జీవితంలో పర్యావరణ–హిత అలవాట్లను చేసుకుంటూ ఆశావహ జీవనశైలిని ఆచరించడం కొనసాగాలి. ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించడం, జీవ విచ్ఛిన్న వస్తువులు లేదా పదార్థాలను వాడడం, ట్రాఫిక్ నియంత్రణలు పాటించడం, ప్రజారవాణను ప్రోత్సహించడం, పునరుత్పాదక ఇంధనాలను వాడుకోవడం, శిలాజ ఇంధనాలను తగ్గించడం లాంటి చర్యలను నిరంతరం తీసుకోవాలి. అడవుల నరికివేత, పారిశ్రామిక వ్యర్థాలు, అసంబద్ధ నీటి నియంత్రణ, అశాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, శక్తి ఉత్పత్తి పరిశ్రమలు, శిలాజ ఇంధన ఆధారిత రవాణా వ్యవస్థలు లాంటి కారణాలతో కాలుష్యం పెరుగుతుంది. కాలుష్యం వల్ల మట్టి మర్యాద మంటగలుస్తుంది. గాలి గరళం అవుతుంది. నీటి నాణ్యత గతి తప్పుతుంది. వీటికి తోడుగా రేడియోధార్మిక, శబ్ద, ప్లాస్టిక్ కాలుష్యాలు మానవ జీవితాలను మరింత జటిలం చేస్తున్నాయి. కాలుష్యం పెరిగితే మానవాళితో పాటు సకల జీవకోటి రోగాలు చుట్టుముడతాయి. కాలుష్యానికి అడ్డుకట్ట వేయక పోతే అదే ఉచ్చులో మనం ప్రాణాలు నిలుపవలసి వస్తుంది. సమర్థవంతమైన నీటి నియంత్రణ మార్గాలు, సుస్థిర రవాణా వ్యవస్థలు, తరగని ఇంధనాల వినియోగాలు, ఆరోగ్యకర సాగు పద్ధతులు, ప్లాస్టిక్ రహిత పౌర జీవనాలు, పర్యావరణహిత అడుగులు, వ్యర్థాల నియంత్రణ, జీవ విచ్ఛిన్న వ్యర్థాలు, పౌర సమాజాన్ని అవగాహన పరచడం, కాలుష్య నియంత్రణ సాంకేతికత వినియోగం, శక్తి వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ చట్టాల కఠిన అమలు లాంటివి రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనలకు దోహదపడతాయి. మనకు జీవన ఆధారమైన భూమిని పవిత్రంగా చూసుకుందాం. నేటి పరిశుభ్రత రేపటి ఉజ్వల ఆరోగ్య భవిష్యత్తు. మన జీవనశైలిలో చిన్న చిన్న మార్పులతో రేపటి పౌరుల ఆరోగ్యాలకు పునాది అవుతాయి. కాలుష్య నివారణే రేపటి తరాలకు వరప్రసాదం అవుతుంది. జీవకోటి ఆరోగ్యకర మనుగడకు నేల, నీరు, గాలి పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాలుష్య కట్టడికి పౌర సమాజం చేయి చేయి కలిపి మానవ హారం పట్టాలి. నేటి హరిత ఆలోచన ఆచరణ మార్గాలే రేపటి తరాలకు ఆరోగ్య గొడుగులు అవుతాయి. కాలుష్య భూతం మనల్ని మింగేయక ముందే మనం దానికి అడ్డుకట్ట వేయాలి.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# డిజిటల్ యుగంలో ఆధునిక బానిసత్వ దురాచారం

బానిసత్వ దురాచారం అనాదిగా మానవాళిని పట్టి పీడిస్తున్నది. డిజిటల్ వెలుగుల నీడన బలవంతపు వెట్టిచాకిరి చీకట్లు కమ్ముకున్నాయి. బానిసత్వం అమానవీయం, మానవ హక్కుల హననం. బానిసత్వం ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 మిలియన్ల అణగారిన వర్గాల ప్రజలు బలవంతంగా ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బంధించబడి జీవితాలను కటిక చీకట్లలో గడుపుతున్నారు. వీరిలో 28 మిలియన్లు బలవంతపు శ్రమ, 22 మిలియన్లు బలవంతపు వివాహాల వలయంలో చిక్కుకొని బతుకులు దుర్భరంగా గడుపుతున్నారు. ఒక వ్యక్తి కడు పేదరికాన్ని బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమంగా బలవంతంగా శ్రమకు నియమించుకోవడం, లైంగిక హింసకు గురి చేయడం, బాల్య వివాహాలు చేసుకోవడం, బాల కార్మికులు, యుద్ధ సంక్షోభాల్లో పిల్లల చేతుల్లో ఆయుధాలు పెట్టడం, వెట్టిచాకిరిని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో చిట్టి చేతులను బంధించడం లాంటి దురాచారాలను బానిసత్వ రూపాలుగా చెప్పుకుంటున్నాం. ఇలాంటి అమానవీయ ఆధునిక బానిసత్వ దురాచారాన్ని రూపుమాపడానికి ఐరాస చొరవ తీసుకొని ప్రతి ఏట 02 డిసెంబర్ రోజు ''అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ అబాలిషన్ ఆఫ్ స్లేవరీ)'' పాటించడం 2016 నుంచి కొనసాగుతున్నది. అభివృద్ధి చెందిన దేశంల్లో సహితం బానిసత్వం, బలవంతపు వివాహాలు జరగడం విచారకరం. అంతర్జాత కార్మిక సంస్థ 2021 వివరాల ప్రకారం ప్రపంచ దేశాల్లో 28 మిలియన్ల ప్రజలు బానిసత్వ చీకట్లలో మునిగి పోయారని, వీరిలో అధికంగా ఏసియా పసిఫిక్ దేశాలు, యూరోప్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా, అమెరికా, అరబ్ దేశాల్లో బానిసత్వం విస్తరించుట గమనించారు. పరిశ్రమలు, వ్యవసాయం, గృహ పనులు, సేవా సంస్థల్లో బానిసత్వ కోరలు అధికంగా వ్యాపించి ఉన్నాయి. దక్షిణాషియా, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, నేపాల్‌లో పేదరికం అధికంగా ఉండడంతో బానిసత్వ దురాచారం వేళ్లూను కొని ఉన్నది. భారత్‌లో 3 కోట్ల బానిసలు బతుకులు భారంగా ఈడ్చుతున్నారు. భారతంలో బానిసత్వ దురాచారం అనేక రూపాల్లో ఉన్నాయి. ప్రాచీన కాలంలో బానిసల నుదుటిపై కాల్చిన కడ్డీలతో శాశ్వత గుర్తులు కూడా వేసే విష సంస్కృతి అమలు అయ్యింది. వినని వారిని కొరడాలతో కొట్టడం, చీకటి గదుల్లో బంధించి ఆహారం ఇవ్వకపోవడం కూడా జరిగేది. రుణ బంధన వ్యవస్థ, వెట్టి చాకిరి, శ్రమ దోపిడీ, బలవంతపు పెళ్లిళ్లు ఆధునిక బానిసత్వ రూపాలుగా కొనసాగుతున్నాయి. బానిసత్వ దురాచారానికి పేదరికం, కులం, సామాజిక అసమానతలతో విడదీయరాని సంబంధం ఉంటుంది. ఇటుక బట్టీలో మాడుతున్న బాల్యాలు, బాల్య వివాహ సంకెళ్లు, బాణాసంచా తయారీ కేంద్రాల్లో విష విస్ఫోటక పదార్థాలతో పిల్లలు నలిగిపోవడం లాంటివని డిజిటల్ యుగంలో కూడా కొనసాగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్న బానిసత్వ దురాచారం రెచ్చిపోతూనే ఉన్నది. బానిసత్వ దురాచారం నేర సమానం,

ఆక్షేపణీయం. అభివృద్ధి భాషణాలు ఒక వైపు, ఆకలి కేకలు మరో వైపు వినిపిస్తూనే ఉన్నాయి. బానిసత్వ దురాచారం జడలు విప్పుతూనే ఉన్నది. చట్టాలు కాగితాల్లో పదిలంగానే ఉన్నాయి. వంటింటిలో చిట్టి బానిస చేతులు బోళ్లు తోముతూనే, బట్టలు ఉతుకుతూనే ఉన్నాయి. బానిసత్వాన్ని బొంద పెట్టని ప్రగతి నిరర్థకం.

# రాజకీయ దురంధరుడు మర్రి చెన్నారెడ్డి

మర్రి చెన్నారెడ్డి (జనవరి 13, 1919 – డిసెంబర్ 2, 1996) భారత జాతీయ కాంగ్రేసు పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు. 1978 నుండి 1980 వరకు, 1989 నుండి 1990 వరకు రెండు పర్యా యాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా (1974–1977), పంజాబ్ గవర్నర్ (1982–1983), గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఫిబ్రవరి 1992 నుండి మే 1993 వరకు రాజస్థాన్, 1993 నుండి ఆయన మరణించే వరకు తమిళ నాడు గవర్నర్‌గా ఉన్నారు . అతను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు .అతి పిన్న వయస్కుడైన మంత్రులలో ఒకరైన ఘనత కూడా ఆయనకు ఉంది. 30 సంవత్సరాల వయస్సులో ఆంధ్ర ప్రదేశ్ మంత్రి కావడం కూడా విశేషం. చెన్నారెడ్డి జనవరి 13, 1919న ప్రస్తుత వికారాబాదు జిల్లా, వికారాబాదు తాలూకాలోని మార్పల్లి మండలం లోని సిరిపురం గ్రామములో శంకరమ్మ, లక్ష్మారెడ్డి దంపతులకు జన్మించారు. హైస్కూలు విద్యార్థిగా వున్న రోజులలో, ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేయడం, గ్రంథాల యాలను స్థాపించడం, సేవాకార్యక్రమాలను నిర్వహించి, తోటి విద్యార్థులను ఉత్తేజ పరిచేవారు. కాలేజీలో చదువుతున్న రోజులలో సాంఘిక సేవా దళాలను ఏర్పాటు చేసి వాటికి నాయకత్వం వహించడమో, లేదా నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ మహా సభలలో ప్రతినిధిగా పాల్గొనడమో చేస్తూ ఉండేవారు. చిన్ననాటినుండి వైద్యవృత్తిని చేబట్టాలనే ఆకాంక్ష బలంగా ఉండేది. చివరకు తన 22వ ఏట ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.యస్ పట్టా తీసుకొనడం ద్వారా ఆయన ఆశయం సిద్ధించింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలో వైద్యులుగా నియమింపబడ్డారు. ఉద్యోగంలో ప్రవేశించిన రెండు నెలలలోనే ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాదు లో స్వతంత్రంగా రెండు వైద్యాల యాలను నెలకొల్పి వైద్యం చేయడం ప్రారంభించారు. రెండు సంవత్సరాలకు ఆ రెండు చికిత్సాలయాలను మూసివేసి, తన జీవితాన్ని పూర్తిగా దేశ రాజకీయాలకు అంకితం చేశారు. గాంధీజీ పిలుపు మేరకు 1935లో ఆంధ్ర మహాసభలో పాల్గొన్నారు. అది ఆయన రాజకీయ అరంగేట్రం. కార్యకర్తగా, సమావేశకర్తగా, ఖాదీ ప్రచారకులుగా, గాంధేయులుగా, విద్యార్థి నాయకులుగా, ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవస్థాపకులుగా అనేక స్థాయిల్లో పనిచేసి అనుభవాన్ని సంపాదించారు. 1938లో జైలు శిక్షను అనుభవించారు. చెన్నారెడ్డి 1941లో ఎం.బి.బి.ఎస్ డిగ్రీ పొందారు. వరంగల్ లోని గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేశారు. తర్వాత రోజుల్లో ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెసును స్థాపించారు.అనేక విద్యార్థి, యువత, విద్యా, అక్షరాస్యత, సాంస్కృతిక సంస్థలలో చురుకుగా పాల్గొనేవారు.ఒక వారపత్రికకు రెండు సంవత్సరాల పాటు సంపాద కత్వము వహించారు. అనేక పత్రికలలో వ్యాసాలు కూడా ప్రచురించారు. చెన్నారెడ్డి అప్పటి హైదరాబాదు రాష్ట్రములోని స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నారు. 1942లో ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1946 లో జరిగిన రాష్ట్ర స్టేట్ కాంగ్రెసు మహాసభకు చెన్నారెడ్డి ఆహ్వాన సంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. చివరకు ఈ స్టేట్ కాంగ్రెసు అధ్వర్యాన్నే, హైదరాబాద్ ప్రజలు నిజాం నిరంకుశ పరిపాలనను ఎదుర్కొని పోరాడారు. నిజాం మీద సాగించిన ఈ పోరాటాన్ని అహింసాయుత పద్ధతిని సాగించాలని డాక్టరు చెన్నారెడ్డి అభిమతం. ఆ సందర్భంలో ఆయన ఢిల్లీ వెళ్ళి పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులను కలుసుకుని వచ్చారు. మహాత్మా గాంధీ. ఆశీస్సులను కూడా పొందారు. ఆయన అనేక సంవత్సరాలు ఆంధ్రా ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా, 30 సంవత్సరాలు పిసిసి వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు.హైదరాబాదు స్వతంత్ర్య పోరాటం ఉధృత రూపం దాల్చడంతో, నిజాం ప్రభుత్వం నాయకులందరినీ అరెస్టు చేసింది. అరెస్టు అయిన నాయకులలో చిన్నవాడైన చెన్నారెడ్డి కూడా ఉన్నారు. చర్చల ఫలితంగా విడుదలై, స్టేట్ కాంగ్రెస్ నాయకులందరు హైదరాబాదు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వలస వెళ్ళి, అక్కడ నుండి ఉద్యమం సాగించారు. ఆ సమయంలో చెన్నారెడ్డి విజయవాడ వచ్చి, ''హైదరాబాదు'' అనే వారపత్రికను నిర్వహిస్తూ, హైదరాబాదు ప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతపరిచారు. ఆ సమయంలో భారత ప్రభుత్వం కలుగజేసుకుని నిజాంపై పోలీసు చర్యలను తీసుకుని, హైదరాబాదు సంస్థానాన్ని ఇండియాలో అంతర్భాగంగా విలీనం చేసింది. దానితో ఇండియా పార్లమెంటుకు హైదరాబాదు రాష్ట్రంలోని కొందరిని ప్రజా ప్రతినిధులుగా భారత ప్రభుత్వం తీసుకొనడం జరిగింది. ఆనాటి పార్లమెంటు సభ్యులలో చెన్నారెడ్డి కూడా ఒకరు. పార్ల మెంటులో హైదరాబాదు లోని విషమ సంఘటనలను, పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీల వంటి వారిని ఆకర్షించాయి. పర్యవసానంగా చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్‌గా ఎన్నుకోబడ్డారు.

# తప్పు చేసిన వారిని శిక్షించకపోతే ఉద్యమాలు తప్పవు

- ప్రిన్సిపల్. వార్డెన్ ను సస్పెండ్ చేయాలి...
- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్
- సస్పెండ్ చేయకపోతే ఆర్జెడి కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా
- తూతూ మంత్రంగా విచారణ జరిపిన డిప్యూటీ డీఈవో పై చర్యలు తీసుకోవాలి

కడప,డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) కాజీపేట మండలం ఏపీ మోడల్ స్కూల్ లో జరుగుతున్న అనేక అంశాలపై సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపల్. వార్డెన్. అధ్యాపకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు కడప నగరంలోని స్థానిక ఆర్జెడి కార్యాలయంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ ఖాజీపేట కడప జిల్లా నందు చదువుతున్న బాలికలకు హాస్టల్ లో వుంటూ అక్కడ చదువు కుంటున్న బాలికలకు చదువు చెప్పే టీచర్ ఒకరు లవ్ పేరు తో లవ్ లెటర్స్ రాస్తూ హాస్టల్ లో మైబైల్ తో రోజూ మాటాడుతు అసభ్య ము గా ప్రవర్తించడం తప్పు అన్నారు.ఆ పాఠశాల పై విచారణ చేసి విధులలో నిర్లక్ష్యం గా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని, సదరు టీచర్ పై పోక్సో కేసు నమోదు చేయాలని, హాస్టల్ వార్డెన్ ని విధుల నుండి తపించాలని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాము.బాలికల కు హాస్టల్ లో భద్రత కరువైనదని, హాస్టల్స్ లోకి మొబైల్ ఫోన్స్ ని ఎలా అనుమతిస్తారని మీకు తెలియాచేస్తున్నాం.స్కూల్స్ లో కనీసం బాలికల పిర్యాదు పెట్టె ఉందో లేదో కూడా తెలియడం లేదని విచారణ చేయాలాని కోరుచున్నాము.సదరు టీచర్



అమ్మాయిలకు రాత్రి పూట ఫోన్ లు చేసి మాటాడుతుంటే వార్డెన్ ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నారని వారి మీద వెంటనే కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డిసెంబర్ మాసంలో 2,37,733 మందికి రూ.104.32 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, డిసెంబర్ 01 వుదయం న్యూస్ ప్రతినిధి :- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 733 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 104.32 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని కృష్ణ నగర్ లో ఉరుకుంద, వడ్డే నాగరాజు లకు వికలాంగుల పెన్షన్, పుల్లమ్మ, చిన్న హుస్సేన్ లకు వృద్ధాప్య పెన్షన్, వసుంధర, లక్ష్మీదేవి లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు...ఈ సందర్భంగా పెన్షన్ లను



లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.. సొంతంగా ఇళ్ళు లేకపోతే ఇంటి కొరకు ఏమైనా దరఖాస్తు చేసుకున్నారా?? నీటి సమస్య ఏమైనా ఉందా?? అని అడిగి తెలుసుకున్నారు...
కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అగ్ని బాధితులకు ఐ.ఎఫ్.ఎల్ సంస్థ ఆర్థిక సాయం



'వి.ఆర్.పురం డిసెంబర్ 1 వుదయం న్యూస్.ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేయడమే లక్ష్యంగా ఐ.ఎఫ్.ఎల్ సంస్థ పనిచేస్తోంది అని ఆ సంస్థ డైరెక్టర్లు పేర్కొన్నారు. ఆదివారం విఆర్‌పురం మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఐ.ఎఫ్.ఎల్ సంస్థ తరఫున ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఐ.ఎఫ్.ఎల్ సంస్థ ఎండీ బొమ్మగాని బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆ సంస్థ డైరెక్టర్లు అబ్దుల్ రెహమాన్ బాబా, ఎస్.కే. భాషా, అత్తిలి వీరబాబు, ఎస్.డి. మేహబూబ్ లు స్వయంగా వెళ్లి బాధితులకు ముప్పై వేల రూపాయల విలువైన గృహోపకరణాలు మరియు ఇతర అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఐ.ఎఫ్.ఎల్ సంస్థ సురక్షితమైనదని, నిరుపేద ప్రజల అభివృద్ధి కోసం బొమ్మగాని బాలకృష్ణ ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం, పేదలను ఆర్థికంగా బలపరచడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలు తమ సంస్థ నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ పులి సంతోష్, ఎంపీటీసీ పూజం ప్రదీప్ మాట్లాడుతూ పేదల కోసం ఐ.ఎఫ్.ఎల్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఈ సంస్థ ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటుందని అభినందించారు. సాయం అందించినందుకు బాధిత కుటుంబాలు ఐ.ఎఫ్.ఎల్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ మీరు చేసిన సాయం మా జీవితాల్లో మరువలేనిదని,కాలిపోయింది ఇళ్లు మాత్రమే కాదు మా మనసులు కూడా...కానీ మీరు ఇచ్చిన ఈ సాయం మాకు ధైర్యం ఇచ్చిందని, మేము మళ్లీ నిలబడగలమనే నమ్మకాన్ని ఇచ్చిందని,మా బాధను ఓదార్చిన ఐ.ఎఫ్.ఎల్ సంస్థ సేవా గాథ మా మండలంలో చాలా కాలం గుర్తుండిపోయే మంచి క్షణంగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.ఎల్ సంస్థ లీగల్ అడ్వైజర్ బైగాని రంగారావు,కారంకి ప్రసాద్, సాయి ,వర ప్రసాద్,సీనియర్ మెంబెర్ జి.వరలక్ష్మి మరియు పొడియం శ్రీరామమూర్తి,గుండువురి లక్ష్మణరావు,పంకు సత్తిబాబు, శ్రీరపు తాతబాబు,ఆ సంస్థ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో హిందూ సమ్మేళన కార్య కార్యక్రమాలు



ప్రొద్దుటూరు, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) పట్టణ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో డిసెంబర్ నెలలో ఇరవై ప్రదేశాలలో హిందూ సమ్మేళనాలు జరపడానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ హిందూ సమ్మేళన సమితి సమన్వయ కర్త డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హిందువు అంటే ఒక జీవన విధానం అని, హిందూ సమాజ ఐక్యత అవశ్యకత గురించి వివరించారు. అలాగే ఆర్ ఎస్ ఎస్ ప్రాంత ప్రచారక్ లక్ష్మణ్ జీ మాట్లాడుతూ హిందూ సమ్మేళన సభలు ఏవిధంగా జరపాలో వివరించారు. కావున పట్టణంలో జరిగే ఈ కార్యక్రమాలలో హిందూ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు, హిందూ బంధువులు మరియు పుర ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ్ మహేష్, జిల్లా కార్య వాహ ప్రసాద్, నగర ప్రముఖ్ రఘు, సమితి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి మురికి నాగేశ్వర రావు ఇతర పట్టణ నాయకులు మరియు సమ్మేళన కార్యక్రమ బాధ్యులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టు



రాయచోటి, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా, మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" మరియు ఫేక్ సీబీఐ/ఈడీ అధికారుల అవతారమెత్తి భారీ మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠా గుట్టును మదనపల్లి 1-టౌన్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.బాధితుడు: మదనపల్లికి చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్స్ రేపురి బెంజిమెన్ గారిని లక్ష్యంగా చేసుకున్న ఈ ముఠా బాధితునికి కాల్ చేసి మీ పాన్ కార్డ్ ను వాడుకొని అక్కౌంట్ ఓపెన్ చేశారు. ఢిల్లీ లో మీ పేరు మీద సీబీఐ/ఈడీ కేసు నమోదు చేసినది. మీ అకౌంట్ యందు 48 లక్షలు డబ్బులు పద్దాయి అంటూ రిసెప్ట్ పంపారు. వెంటనే 48 లక్షలు డబ్బులు రీఫండ్ చేయాలి అని చేయకపోతే మా వాళ్ళు మీ పక్కనే ఉన్నారు అరెస్ట్ చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు అంటూ భయభ్రాంతులకు గురిచేసి ఆయనను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి 25.07.2025 వ తేదీన రూ.48 లక్షలు కాజేశారు. అరెస్ట్:సోమవారం రాయచోటిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులను (పటాన్ ఇంతియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్) పోలీసులు అరెస్ట్ చేశారు.స్వాధీనం చేసుకున్న వస్తువులు నిందితుల వద్ద నుండి రూ.32,00,000/- నగదు, 25 ఏటీఎం కార్డులు, 3 మొబైల్ ఫోన్లు, 4 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖాతాల్లో ఉన్న రూ. 7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు.మోసం జరిగిన తీరు:నిందితులు కాంబోడియా %-% కువైట్ కేంద్రంగా ఈ అంతర్జాతీయ రాకెట్‌ను నడిపిస్తున్నారు. అమాయక ప్రజలకు వీడియో కాల్స్ చేసి, "మీ పేరుపై డ్రగ్స్ కేసులు, ఫేక్ ఎఫ్.ఐ.ఆర్ లు ఉన్నాయి" అని సీబీఐ/ఈడీ అధికారులమంటూ భయభ్రాంతులకు గురిచేస్తారు."డిజిటల్ అరెస్ట్" పేరుతో బాధితుల నుండి భారీ మొత్తంలో డబ్బును వివిధ ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులకు సూచన:మీరు దాచుకున్న పదవీ విరమణ సొమ్ముపైనే నేరగాళ్ల కన్ను పడింది. మీకు వచ్చే ఇలాంటి బెదిరింపు ఫోన్ కాల్స్ పట్ల ఆందోళన చెందవద్దు. వారు మిమ్మల్ని ఎంత భయపెట్టినా, వెంటనే ఫోన్ కట్ చేయండి. మీరు మోసపోయినట్లు అనుమానం వస్తే, వెంటనే 1930 నంబర్ కి కాల్ చేయండి. లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి. దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.భయం వద్దు... జాగ్రత్తగా ఉందాం... సైబర్ నేరాలను అరికడదాం అంటూ ఎస్పీ పేర్కొన్నారు.అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తున్న "డిజిటల్ అరెస్ట్" విధానంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక గోడ పత్రికలను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి , మదనపల్లి డీఎస్పీ ఎస్. మహేంద్ర, మదనపల్లి 1 వ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సీఐ మహమ్మద్ అలీ, ఎస్ఐలు, అన్వర్ బాషా, శివకుమార్, పోలీసు సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాల నిఘా



కడప, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) కడప నగరంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతున్నారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని చట్టపరమైన స్టాండ్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, రవీంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించి చర్యలు చేపట్టారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



చింతూరు, డిసెంబర్ 01 వుదయం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సూచన మేరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం చింతూరు సచివాలయం లో పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు కిడ్నీ పేషెంట్లకు వికలాంగులకు వితంతువులకు ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి క్లస్టర్ కన్వీనర్ ఓబిల్లనేని నరసింహారావు. నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు ఆకోజు సూకాచారి బిజెపి నాయకులు నామాల శ్రీనివాసరావు మరియు సచివాలయ సిబ్బంది జి మోహన్ ఎస్ రామచంద్రరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం గురించి రేఖపల్లి జంక్షన్ లో ర్యాలీ



వి ఆర్ పురం డిసెంబర్ 1 వుదయం న్యూస్. రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్. నీలు ఫర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం గురించి రేఖపల్లి నుండి రేఖపల్లి జంక్షన్ వరకు ర్యాలీ చేయటం జరిగింది ఈ ర్యాలీ లో నా లక్ష్యం ఎయిడ్స్ లేని సమాజం, ఎయిడ్స్ వ్యాధి కి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం,ఆరోగ్యం మే మహా భాగ్యం,ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు అంటించుకొనే వ్యాధి, తరిమి కొడదాం తరిమి కొడదాం ఎయిడ్స్ వ్యాధిని తరిమి కొడదాం అంటూ రేఖపల్లి జంక్షన్ లో మనవహారం పెట్టి ఎయిడ్స్ గురించి చెప్పటం జరిగింది అలాగే కె జి బి వి హాస్టల్లో పిల్లకు ఎయిడ్స్ వ్యాధి గురించి ఎయిడ్స్ వ్యాధులు లైంగిక సంబందాల వలన లేదా సిరంజిలా వలన రక్త మార్పిడి వలన వచ్చును అని డాక్టర్ గారు వివరంగా చెప్పటం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొనవారు ఆయురువేదిక డాక్టర్ గారు స్వర్ణ లత గారు పి హెచ్ ఎన్ భద్రకాళి ఎం ఎల్ హెచ్ పి లు, మంగ, పోచమ్మ, అనూష, హెచ్ ఎ లు శ్రీనివాస్, రత్తయ్య, సత్యనారాయణ, సతీష్, ఎ ఎన్ ఎమ్ లు చంద్రమ్మ, పార్వతి, తెలుగు సిబ్బంది,ఆశలు పాల్గొన్నారు

# వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం కడప డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహణ



కడప, డిసెంబర్ 01,(వుదయం ప్రతినిధి) వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఈరోజు కడప డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు గారు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ గారు, అడిషనల్ డిఎం %d% హెచ్ఓ డాక్టర్ రవి బాబు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని విశిష్ట సేవలకు గాను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కడప మైక్రోబయాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ %d% ఐసిటిసి ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. గీతాంజలి గారుకు అతిథుల చేతుల మీదుగా అప్రిసియేషన్ సర్టిఫికేట్ ప్రదానం చేశారు.అలాగే, ఐసిటిసి సెంటర్ సిబ్బంది కౌన్సిలర్ ఇమ్మిడిశెట్టి చంద్రయ్య మరియు ల్యాబ్ టెక్నీషియన్ షేక్ మొహమ్మద్ జాకీర్ కూడా తమ విశేష సత్కరించబడ్డారు.కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు, ఎయిడ్స్ పై అవగాహన పెంపుదల, సమయానుసార వైద్య పరీక్షల ప్రాముఖ్యత, ప్రజలలో అపోహలను తొలగించే విధానాలు, మరియు రోగులను గౌరవంతో చూడాల్సిన అవసరంపై పలు ముఖ్య సూచనలు చేశారు.

వుదయం



# పాఠశాలల పనితీరుపై ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం పరిశీలన

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నోడల్ అధికారి గుండు రవి



ఖానాపురం, డిసెంబర్ 1 (వుదయం ప్రతినిధి):మండలంలోని రంగాపురం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలను ప్యానెల్ ఇన్స్పెక్షన్ ప్రత్యేక బృందం సందర్శించి ఉపాధ్యాయుల రిజిస్టర్లను విద్యార్థుల చదువును ఏకాగ్రతను నోటుబుస్సును యూనిఫామ్ మధ్యాహ్న భోజనాన్ని క్షుణాంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలంలోని రంగాపురం యుపిఎస్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల పనివేళలు ఉపాధ్యాయుల పనితీరు హాజరు పట్టికను విద్యార్థుల ప్రేయర్ విద్యార్థుల బుక్స్ నోట్ బుక్స్ విద్యార్థులు చదివే విధానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే విధానాన్ని క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు అందించేమధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని పరిశీలించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బోడలాలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన ఏకాగ్రత విద్యార్థుల యూనిఫామ్ మెయింటెనెన్స్ పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉన్నట్లు తెలుపుతూ, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎంకు ఉపాధ్యాయ బృందానికి పలు సూచనలను నోడల్ అధికారి చేశారు. ఈ కార్యక్రమంలో యూపీ లెవెల్ పాఠశాల పరిశీలకులు నోడల్ బృందం నరసింహులు, రఘుపతి, సారయ్య, యాకయ్య, జోసెఫ్ విద్యార్థులు సిబ్బంది తదితరులు.

# 4 హౌస్ ల విభజనతో విద్యార్థులకు మేలు.. జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, డిసెంబర్-01(వుదయం ప్రతినిధి) పాఠశాలల్లోని విద్యార్థులను 4 హౌస్ లో కింద విభజించడం తో వారికి మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా గ్రంథాలయం, పురపాలక భవనం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. మున్సిపల్ ఆఫీసులో పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్య సంస్థల్లో పిల్లలను 4 హౌసెస్ గా విభజించామని, రెడ్ హౌస్ కు అబ్దుల్ కలాం పేరు, గ్రీన్ హౌస్ కు శకుంతల దేవి, బ్లూ హౌస్ కు సి.వి.రామన్, యేల్లో హౌస్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలు వ్యక్తిత్వ వికాసం పెంచేందుకు, నాయకత్వ లక్షణాలు ఇంప్రూవ్ చేసేందుకు ఈ హౌస్ ల మధ్య వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్, క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జెడ్పిహెచ్ఎస్ బాలురు పాఠశాలలో ముందుగా నాలుగు హౌస్ లను ఏర్పాటు చేసిన పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు. 4 హౌస్ ల వ్యవస్థ ద్వారా పిల్లలతో మొక్కల పెంపకం వంటి సమాజ బాధ్యత సేవ కార్యక్రమాల వైపు కూడా దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ పాఠకులకు అవసరమైన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోటీ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరై పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో పాత నీటి ట్యాంకరు కూలుస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని, నూతన వాటర్ టాంకర్ నిర్మించే వరకు త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను, ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 100% వసూలు చేయాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు.అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, పాత ట్యాంకర్ కూల్చివేత, నూతన ట్యాంకర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎం ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి పౌర సరఫరాల శాఖ,మార్కెటింగ్, ఐ.కే.పి.,సహకార శాఖ,మిల్లర్ లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు పై సమీక్షించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు,తేమ శాతం ఉన్న ధాన్యం కాంటా వేయాలని అన్నారు.తుపాన్ ప్రభావం దృష్ట్యా వర్షం పడితే ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని అన్నారుమిల్లర్ లు వచ్చిన ధాన్యమును వెంటనే దిగుమతి చేసుకొని ఓ.పి. ఎం .ఎస్. లో అంగీకరిస్తే నే రైతులకు మద్దతు ధర విడుదల చేయడానికి ఉంటుందని, కాబట్టి మిల్లర్లందరు సహకరించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని,కొనుగోళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు .పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు.పత్తి 7 క్వింటాళ్ల పై దిగుబడి ఉంటే రైతు వ్యవసాయ విస్తరణ అధికారి ధృవీకరించిన సర్టిఫికెట్ తో కొనుగోలు కు తీసుకురావాలని తెలిపారు .మొక్క జొన్న కొనుగోళ్ల పై సమీక్షించి వేగంగా కొనుగోళ్ళు చేయాలని అన్నారు.సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు.సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,జిల్లా సహకార అధికారి కృష్ణ, డి.ఆర్.డి. ఓ నర్సింహులు,మార్కెటింగ్ అధికారిని బాలమణి,జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం నన్ను గెలిపించండి:

## కాంగ్రెస్ అభ్యర్థి వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజ



గద్వాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మం డలం బిజ్వారం గ్రామ ప్రజల ఐకమత్య మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజ అభ్యర్థి మంచి తనానికి అభిమతానికి ఏకమై మద్దతుగా భారీ ర్యాలీతో కదిలిన బిజ్వారం గ్రామ ప్రజలు సోమవారం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో గ్రామ ప్రజల ఐకమత్య మద్దతుతో సీనియర్ నాయకులు వై.శ్రీ నివాస్ రెడ్డి సతీమణి వై.శైలజ బిజ్వారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.అనంతరం సర్పంచ్ అభ్యర్థి వై.శైలజ గ్రామ ప్రజలతో కలిసి మాట్లా డుతూ బిజ్వారం గ్రామాభివృద్ధికై అనుని త్యం గ్రామ ప్రజలకు అందుబాటులో వుంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎల్లకాలం కృషి చేస్తా నన్నారు బిజ్వారం గ్రామం అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకో వాలని బిజ్వారం గ్రామం కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్ నాయకుడు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజ అన్నారు బిజ్వారం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ఆదరించి ఎన్నుకోవాలని తెలిపారు గ్రామంలో ఉన్న ప్రజల అవసరాలు తెలిసిన మనిషిగా పనిచేస్తా నని వాగ్దానం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం రుణమాఫీ ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం లాంటి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ఆమె సూచించారు. గ్రామ ప్రజలు తన వెంట ఉన్నారని తనకు విజయం తప్ప కుండా వరిస్తుందని గ్రామంలోని ప్రజలు తనను సొంత అక్క చెల్లెల్లుగా భావిస్తున్నారని వారి కోరిక మేరకు కచ్చితంగా సర్పంచ్ అవుతానని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వై.సత్యా రెడ్డి,వై. రాజారెడ్డి రెడ్డి కులమ తాలకు తీతంగా బిజ్వారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 1,3,5, సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల





నారాయణపేట టౌన్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ,ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 1, 3,5 ,సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 27 డిసెంబర్ 2025 వరకు చెల్లించాలని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాక పరీక్ష తేదీలు 5 వ సెమిస్టర్7 ఫిబ్రవరి 2026 నుండి 12 ఫిబ్రవరి 2026 వరకు,3వ సెమిస్టర్ 13 ఫిబ్రవరి 2026 నుండి 20 ఫిబ్రవరి 2026వరకు,1వ సెమిస్టర్ 22 ఫిబ్రవరి 2026 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు పరీక్షలు నిర్వహించ బడునని ఆయన తెలిపారు. మిగతా వివరాల కొరకు నారాయణపేట స్టడీ సెంటర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్ : సిఐ మధు



మధిర, డిసెంబర్ 1(వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31మంది దుకాణ యజమానులకు కౌన్సి లింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధం గా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు.ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన మాజీ జెడ్పిటిసి



జన్నారం, డిసెంబర్ 1(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్షినాయక్ బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం హైదరాబాదులో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆయనకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

# డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

పెద్దపల్లి, డిసెంబర్ -01(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని పరేడ్ గ్రౌండ్ నందు ఉదయం 9 గంటల నుండి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం ఆ ఒక ప్రకటనలో తెలిపారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు ఉరుకొండ ఎస్సై కృష్ణదేవరా..



ఊర్కొండ న్యూస్ 01 వుదయం ప్రతినిధి ఊరుకొండ మండల కేంద్రంలో ఊరుకొండ ఎస్సై కృష్ణదేవరా మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ. కృష్ణదేవరా హెచ్చరించారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనై ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆగ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు.సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమేఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కృష్ణదేవరా హెచ్చరించారు.

# 6లోపు ఉత్తమ సేవా/ప్రతిభ అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలి..

## జిల్లా ఇంచార్జి మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్



పెద్దపల్లి, డిసెంబర్ -01(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 6లోపు వివిధ రంగాలలో ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ (ఇంచార్జ్ )అధికారి పి.నరేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు క్రిస్మస్ 2025 సంబరాలలో భాగంగా సామాజిక, విద్యా , వైద్య , సాహిత్యం, కళా, క్రీడా మొదలగు వివిధ రంగాలలో ఉత్తమ సేవ, ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన క్రైస్తవ వ్యక్తులను, సంస్థలను తెలంగాణ ప్రభుత్వం సత్కరిస్తుందని తెలిపారు. 30 సంవత్సరములకు పైబడి ఉత్తమ సేవ/ప్రతిభ కనబరిచిన వ్యక్తులు లేదాసామాజిక, విద్యా, వైద్య రంగాలలో ఉత్తమ సేవ/ప్రతిభ కనబరిచిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నామని, నామినేషన్ ఫారాలు మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ నందు గల కార్యాలయం నుండి వ్యక్తిగతంగా గాని లేదా www.tscmfc.in వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని పొందవచ్చునని, పూర్తి చేసిన నామినేషన్లను జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, పెద్దపల్లి కార్యాలయంలో డిసెంబర్ 6 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని, ఇతర వివరాల కొరకు 040-23391067 నెంబర్ నందు సంప్రదించాలని పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయం



పెద్దపల్లి డిసెంబర్ -01(వుదయం ప్రతినిధి) ఈరోజు అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబం మామిడి లక్ష్మి , మామిడి గిరి యాదవులపై దుర్భరమైన సంఘటనపై పత్రిక సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు సాగర్ యాదవ్ పేర్కొన్నారు. సమాజంలో అత్యంత అవమానియ ఘటనను ముక్తకంఠంతో మా యువజన సంఘం ఖండిస్తుందని పేర్కొంటూ అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోకుంటే,.ప్రభుత్వం స్పందించకుంటే మా యువజన నాయకత్వంలో వారికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తూ.... ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన... అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ...అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ తరపున నల్గొండ జిల్లాలో జరిగిన అవమానియా సంఘటనను ముక్త కంఠంతో ఖండిస్తూ అట్టి చర్యలకు పాల్పడ్డ బోళ్ళ వెంకటరెడ్డిని, ఉట్కూరి సందీప్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలని, వారిపైన అట్రాసిట్ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని పత్రికా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి సంఘటనలను ప్రోత్సహిస్తున్న ఆ జిల్లా మంత్రి కోమీటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఏ సంఘటనలకు పాల్పడతారో ఆ సంఘటనలతోటే వారికి ప్రతి చర్యగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆ గ్రామంలో అవమాన సంఘటనకు బాధ్యత వహించి ఆ అభ్యర్థిని యునాన్మసుగా సర్పంచ్ గా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా యాదవులు ఎదుగుతున్న క్రమాన్ని తట్టుకోలేక ఇలాంటి చిల్లర ఘటనలకు పాల్పడుతున్నారని ఇకముందు ఏ సందర్భంలో అయినా ఎవరైనా ఇలాంటి దాడులకు పాల్పడితే అదే దాడితో వారికి బుద్ధి చెప్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. 42%తో ప్రభుత్వం ముందుకు వచ్చి హైకోర్టు ఆదేశంతో 17% రిజర్వేషన్ కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 42 శాతానికి రాష్ట్రంలోనీ అన్ని పార్టీలు మద్దతు తెలిపి 42 శాతానికి అంగీకరించి ఈరోజు స్థానిక సంస్థల్లో జరుగుతున్న ఎన్నికలకు గత 42 శాతంతో నిర్ణయింపబడ్డ రిజర్వేషన్ల ఆధారంగా అన్ని పార్టీల నియోజకవర్గ బాధ్యులు బాధ్యత వహించి, తీసుకొని బీసీ అభ్యర్థులను గెలిపించాలని వారి వెన్నంటి ఉండి గెలిపించుకోవాలని సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లానాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అవగాహన సదస్సు



గద్వాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) ఓయంఐఎఫ్ (ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో సోమవారము నాడు గద్వాల మండలం జమ్మిచేడు గ్రామంలో హెచ్ఐవి ఏఐడీఎస్ ఎస్ టి ఐ టిబి వంటి వ్యాధులపై నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓయంఐఎఫ్ మండల కోఆర్డినేటర్ వి.అనురాధ మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా సోకుతుందని తెలియజేశారు (1) కలుషితమైన సూది సిరంజీలను వాడరాదని (2) హెచ్ఐవి సోకిన వ్యక్తి నుండి రక్తం తీసుకోరాదని (3) హెచ్ఐవి సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోరాదని తప్పనిసరి అయితే కండోమ్ వాడాలని (4) ఒకవేళ తల్లికి హెచ్ఐవి సోకినట్లయితే కచ్చితంగా ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చు అని తెలియజేశారు. క్షయ వ్యాధి ఎస్ టి ఐ పైన కూడా అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ 18 నుంచి 60 సంవత్సరముల గల వ్యక్తులు ఎవరైనా హెచ్ఐవి పరీక్షలు చేయించుకొని హెచ్ఐవి ఉన్నదో లేదో తెలుసుకోవాలని హెచ్ఐవి సోకిన ఎవరు కూడా భయ పడరాదని ఏఆర్ టి మందుల ద్వారా జీవితకాలన్ని పెంచుతాయని తెలియజేశారు. అలాగే హెచ్ఐవి ఉన్న వ్యక్తుల వల్ల వివక్షత చూపరాదని ఒకవేళ వివక్షత చూపితే పి ఎల్ హెచ్ ఐ వి 2018 ప్రకారం జైలు శిక్ష కూడా ఉంటుందని తెలి యజే శారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు డి సి సెంటర్ విద్యార్థులు టీచర్ ఓఎంఐఎఫ్ హెల్త్ వర్కర్లు జోగినిలు ఇతరులు పాల్గొ నడం జరిగింది.

# సీఎంను సన్మానించిన శివకుమార్ రెడ్డి




నారాయణ పేట టౌన్ డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) మక్తల్ పర్యటనలో భాగంగా వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రిని మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి స్వాగతం పలి కారు. మక్తల్ లో సోమ వారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నారాయణపేట నియోజకవర్గం లోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు కాంగ్రెస్పార్టీ నాయకులు తెలిపారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి: డీసీపీ భాస్కర్



జన్నారం, డిసెంబర్ 1 (వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జన్నారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఎస్సై జి.అనూష తో కలిసి పరిశీలించారు.ఈ సంద ర్భంగా సోమవారం సాయంత్రం చింతగూడ తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోటీ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పోటీ అభ్యర్థులు, అధికారులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి వివిఎం పరీక్షకు ఎంపికైన ఏనుగు సుప్రీత్ రెడ్డి



జన్నారం,డిసెంబర్ 1(వుదయం విలేకరి) రాష్ట్రస్థాయిలో నిర్వహించే వివిఎం పరీక్షకు జన్నారం పట్టణంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థి ఏనుగు సుప్రీత్ రెడ్డి ఎంపికైనట్లు స్లేట్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.సైన్స్ రంగంలో ప్రతిభను వెలికి తీయడానికి దేశంలోనే డిజిటల్ ఆధారంగా నిర్వహించే విద్యార్థి విజ్ఞాన్ మంతన్ అతిపెద్ద సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష లో రాష్ట్ర స్థాయి క్యాంపు పరీక్షకు ఆయన ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ..విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించడం, పరిశోధన దృక్పథాన్ని అభివృద్ధి చేయడం, సాంకేతిక ప్రపంచంలో ముందుకు నడిపే సామర్థ్యాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో నిర్వహించబడే ఈ పరీక్షలో రాష్ట్ర స్థాయికి అర్హత సాధించడం విద్యార్థి కృషి, పట్టుదల, ప్రతిభలకు నిదర్శనమన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి ని పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపాల్ లు షీరీన్ ఖాన్, సుప్రీత్ రెడ్డి లు అభినందించారు.

# సేవ చేసిన చేతిని కట్టేసి, నిజం చెప్పిన నోటిని నొక్కేశారు..




వర్ధన్నపేట డిసెంబర్ 01 (వుదయం ప్రతినిది): ఒకప్పుడు వర్దన్నపేట ఏరియా ఆసుపత్రి అంటే ఆశ..ఆత్మ విశ్వాసం...రోగికిప్రాణం (భరోసా). కానీ, ఆ ప్రతిష్ట అంతా తెచ్చింది ఒక గైనకాలజీ వైద్యుడే. ఇక్కడ అతడు సేవలు కోకొల్లల ఆపరేషన్లు చేసి... ఎన్నో ఇళ్లను నవ్వుల్లో ముంచిన ఆ వైద్యుడు,ప్రజల దృష్టిలో సాక్షాత్తు సోమేశ్వరుడు. అయితే.. ఆయనిచ్చిన సేవ, ఆయన నిలబెట్టిన పేరు మీదే కొందరు. అబాసూపాలు... అబద్దాలు... దురుద్దేశాల పండుగ చేసుకున్నారని ప్రజల్లో ఇప్పుడు వినిపిస్తున్న మాట.సేవ చేసిన చేతిని కట్టేసి...నిజం చెప్పిన నాలుకను నొక్కేసి...ఆసుపత్రి దేవుడిని బయటకు తోసేయడంతోఇప్పటి దుస్థితిని చూసి ప్రజలు మండి పోతున్నారు. ఆసుపత్రిలో దేవుడు వెళ్లాడు...ఇప్పుడు దయ్యాలు, కుక్కలు, కోతులకే రాజ్యం మిగిలింది అని ప్రజలు ఫైర్ అవుతున్నారు. ఆయన్నే తిరిగి తీసుకొస్తే...మళ్లీ ఆసుపత్రికి జీవం, ప్రజలకు శాంతి, రోగులకు రక్షణ చేరుతుందని గ్రామాల్లో వినిపిస్తున్నది ఒక్కటే సోమేశ్వరుడు రావాలి... ఆసుపత్రి నిలబడాలి!" ఏం చేసినా కాలం తీర్పు తప్పదంటూ ప్రజలు అంటున్నారు. అవమానపరిచిన వారే ఇప్పుడు అబాసూపాలు అవుతున్నారు. ఇదే దేవుడి నాటకం.

# భరత్ స్కూల్ లో ఎయిడ్స్ పై అవగాహన




మధిర, డిసెంబర్ 1 (వుదయం ప్రతినిధి) భరత్ విద్యానికేతన్ స్కూల్ మేనేజ్మెంట్ శీలం విద్యాలతా వేంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న నిర్వహించే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పై సమాజంలో అవగాహన పెంపొందించడం చాలా అవసరం.ఎయిడ్స్ ఒక పెద్ద ఆనారోగ్య సమస్య అయినప్పటికీ,సరైన సమాచారం, ముందస్తు జాగ్రత్తలు, సమయానికి చికిత్స ద్వారా దీన్ని నియంత్రించడం పూర్తిగా సాధ్యమే.ఎయిడ్స్ గురించి సమాజంలో ఇంకా అనేక అపోహలు ఉన్నాయి. అవగాహన లోపమే వాటికి కారణం. ప్రజలకు స్పష్టమైన, శాస్త్రీయమైన సమాచారాన్ని చేరవేయడం మనందరి బాధ్యత. గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయాలన్నారు. ఆనారోగ్య సమస్య మాత్రమే వివక్ష చూపడం తప్పు. రోగులతో సాధారణ పరిచయం వల్ల వైరస్ వ్యాప్తి చెందదు. సరైన జాగ్రత్తలు, చికిత్స, అవగాహన ఇవే ఎయిడ్స్ నియంత్రణకు కీలకం. ఈ కార్యక్రమములో పాఠశాల హెడ్మాస్టర్ జింకల కోటేశ్వరరావు, ఇన్చార్జి కటికల రవీందర్ రెడ్డి, టి ఉమా, ఇన్చార్జి బెల్లంకొండ స్రవంతి ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరాటే చాలెంజర్ కప్ లో సత్తా చాటిన కింగ్ షోటో కాన్ విద్యార్థులు

మహబూబ్ నగర్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)జడ్చర్ల పట్టణంలో జరిగిన కరాటే చాలెంజర్ కప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచి గ్రాండ్ చాంపియన్ షిప్ లు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో 10 మంది విద్యార్థులు గ్రాండ్ చాంపియన్ షిప్ లు సాధించినట్లు తెలిపారు. కతాస్ బాలుర విభాగం వ్యక్తిగత బ్లాక్ బెల్టులో అర్ష్ జమీల్ గ్రాండ్ చాంపియన్ షిప్, బ్రౌన్ బెల్టులో అమాన్ ఖాన్, గ్రాండ్ చాంపియన్ షిప్, బ్లూబెల్టులో మహ్మద్ షరీఫ్ గ్రాండ్ చాంపియన్ షిప్, పర్పుల్ బెల్టులో జుల్ఫికర్ గ్రౌండ్ చాంపియన్ షిప్, బ్రౌన్ బెల్టులో సాబేర్ పాష గ్రాండ్ చాంపియన్ షిప్, వైట్ బెల్టులో అబూబకర్ గ్రాండ్ చాంపియన్ షిప్, బాలికల్లో పర్పుల్ బెల్టులో హప్సా బేగం గ్రాండ్ చాంపియన్షిప్, బ్లూబెల్టులో అయేషాబేగం గ్రాండ్ చాంపియన్షిప్, గ్రీన్ బెల్టులో ఖిజ్ర గ్రాండ్ చాంపియన్ షిప్, వైట్ బెల్టులో అఫిఫా కౌసర్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా ఇతర విభాగాల్లో గుల్ ఫిషా ఆరెంజ్ బెల్టులో బంగారు పతకం, అహ్మద్ వైట్ బెల్టులో బంగారు. పతకం, బ్రౌన్ బెల్టులో ఖాసీం అలీ బంగారు పతకం, వైట్ బెల్టులో అయాన్అలీ బంగారు పతకం, గ్రీన్ బెల్టులో బిలాల్ అజీమ్ బంగారు పతకం, ఎల్లో బెల్టులో అజీజ్ రజత పతకం, కే.తనిష్ కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులు గత కొన్నేళ్ల నుంచి జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో తనవద్ద కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో యూనివర్సిటీ గేమ్స్లో రాణించి మరియు అంతర్జాతీయ స్థాయిలలో నేపాల్, శ్రీలంక, సౌదీ అరేబియా ఇతర దేశాల టోర్నమెంట్లో రన్నియించి పతకాలు సాధించినట్లు శిక్షకుడు జాంగిర్ భాషా ఖాద్రి తెలిపారు.

# రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని




మహబూబ్ నగర్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముద్దీని అన్నారు. హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, నామినేషన్ల పరిశీలన కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి,ఎం.సి.సి ,ఎన్నికల వ్యయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కూడా సమకూరుస్తున్నట్లు తెలియజేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు,మైక్రో అబ్జర్వర్ లను నియమించనున్నట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.ఎస్.పి.డి జానకి మాట్లాడుతూ ఎఫ్.ఎస్.టి.,ఎస్.ఎస్.టీ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నట్లు,బైండోవర్ కేసులు 61 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి, ఎస్పీ డి జానకి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన – జిల్లా కలెక్టర్



హనుమకొండ, డిసెంబరు 01 (వుదయం జిల్లా ప్రతినిధి) : ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, నిన్న ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై ప్రజలందరికీ అవగాహన కల్పించాలి – జిల్లా కలెక్టర్

## – ఎయిడ్స్ ర్యాలీని జెండా ఊపిన జిల్లా జడ్జి, డిఎంహెచ్ఓ




వరంగల్, డిసెంబర్ 01 (వుదయం జిల్లా ప్రతినిధి) :ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎంఏ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా, సెకండ్ అడిషనల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఐఎంఏ హాల్లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సత్య శారదా దేవి కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ వేదిక నలంకరించిన పెద్దలందరూ కూడా జ్యోతి ప్రజ్వలన చేశారు .అనంతరం కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ మాట్లాడుతూ పూర్వ కాలంలో కుటుంబ వ్యవస్థ సమిష్టిగా ఉండడం వలన ఆ కుటుంబం లోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునే వారని తెలిపినారు.ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు పడి క్షని కావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారు. అందుకుగాను కుటుంబములోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని సమాజానికి హానిగలుగకుండా బాధ్యత వహించాలని తెలిపినారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కార్యక్రమానికి ముందు జిల్లాలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పై తీసుకుంటున్న చర్యల గురించి అవగాహన కార్యక్రమాల గురించి తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి ముందుగా హెచ్ఐవి తో ప్రారంభమవుతుందని ఇది సోకడానికి ప్రధాన కారణాలు సురక్షితముగాని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజీవలు, రక్తము మార్పిడి ,హెచ్ఐవి కలిగిన తల్లి నుండి బిడ్డకు సోకే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని వివరించినారు. డాక్టర్ హరి చందర్ రెడ్డి ఎంజీఎం సూపరింటెండెంట్ మాట్లాడుతూ హెచ్ఐవి పైన అవగాహన కల్పించాలని హెచ్ఐవి సోకిన వారికి వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కాబట్టి తగిన చికిత్సలు తీసుకొని ఇతర వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరారు. డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి మాట్లాడుతూ ఐ సి టి సి, పి పి టి సి టి లలో ఉచితముగా పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలను ఇస్తూ వారికి చికిత్స అందిస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలో వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది ప్రయత్నం చేస్తూ తగిన ఫలితాలు రాబట్టి ఎయిడ్స్ వ్యాధి విస్తరించకుండా చేస్తున్నారని తెలిపినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వివిధ ఎన్జీవో సంఘాలలోని సభ్యులకు, ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసాపత్రాలు ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్ , డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్, పల్లె దావకాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది డి పి ఎం సుధాకర్ డిఐఎస్ రామకృష్ణ ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్ట్ ట్రక్కర్స్, వర్ట్ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారిటు ,కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తిపీఠం గోశాలకు గ్రాసమును దానం చేసిన జిలాల్పూర్ రైతు



నారాయణపేట టౌన్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)శక్తి పీఠం – శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం ఆధ్వర్యములో నారాయణపేట జిల్లా కేంద్రములో నిర్వహింప బడుతున్న శక్తి పీఠం సురభి గోశాలకు నారాయణపేట మండలం జిల్లాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు వసంత్ రెడ్డి 2ట్రాక్టర్ల వరి గడ్డిని దానంగా సమర్పిం చారు.శక్తి పీఠం చేస్తున్న గోసేవలో తాము భాగస్వాములైనందుకు శక్తి పీఠం తరపున , శక్తి పీఠం సురభి గోశాల తరపున బసంత్ రెడ్డికి వారి సమస్త కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు శక్తి పీఠం అధిపతి శాంతానంద్ తెలిపారు. శక్తి పీఠం సురభి గోశాలకు వరిగడ్డి, సొప్ప, పచ్చిగడ్డి, తదితర వస్తురూపంలో దాతలు దానం సమర్పించుకోవచ్చునీ తెలిపారు.పూర్వికుల, పెద్దల దినవారాల సందర్భంగా , వారి జ్ఞాపకార్థం కూడా గోశాల కు దానము సమర్పించు కోవడం జరుగుతుందనీ లో తెలిపారు.గౌరక్షణకు ముందుకు వస్తే ముక్తి లభిస్తుందని అన్నారు.

# సీపీఐ పార్టీ కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చింది -సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్




లక్షెట్టిపేట, డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి): అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో సీపీఐ పార్టీ కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చింది, కానీ కాంగ్రెస్ ఎన్నికల పొత్తును విస్మరించి నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ స్థానాల్లో పోటీ చేయడం న్యాయం కాదని, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఉన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ప్రజా పోరాటాల ద్వారా పలు రకాల సమస్యలకు పరిష్కారం చూపుతున్న సీపీఐ పొత్తును కాంగ్రెస్ నాయకులు విస్మరించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని 118 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు సీపీఐ మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. అంతేకాకుండా ప్రజలు జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారని తెలిపారు. అంతకుముందు దౌడపల్లి సర్పంచ్ అభ్యర్థి మేదరి దేవవరం మాట్లాడుతూ తాను సర్పంచ్ పోటీలో లేనంటూ అసత్య ప్రచారం చేస్తూ సీపీఐ ని దెబ్బ కొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తన నిస్వార్థ సేవలను, ప్రజలకు అందుబాటులో ఉంటే విధానాన్ని బట్టి న్యాయంగా ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, ఏఐటీయూసీ నాయకులు రమణ రెడ్డి,నాయకులు దేవయ్య, మధుకర్, దేవేందర్, సత్తన్న, శాంతయ్య, శ్రీదేవి, విజయలక్ష్మి,శంకరయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) ఈ రోజు ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ పిహెచ్ సి లోప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవగాహన ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి అరుణ, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ జగదీశ్వర్ ప్రసాద్, పల్లె పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ రుచిత, సూపర్వైజర్ కే రామ్ మోహన రావు, నర్సింగ్ ఆఫీసర్స్ సునీత,రాజ్యలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ కాజా అజీముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ విద్యాపతి కరుణాకర్, కరుణాకర్, ఆయుష్ ఫార్మసిస్ట్ శ్రీకాంత్, రాఘవేందర్, శాంతి, కేజీబీవీ ట్యూటర్ పౌర్ణమి, వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి ఇసంపల్లి సురేఖ




డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి మోడల్ కాలనీకి చెందిన ఇసంపల్లి సురేఖ రమేష్ సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని గ్రామ ప్రజలకు మేధావులకు, అభ్యుదయ వాదులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, సంఘసంస్కర్తలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు ఆధారంగా గ్రామానికి సేవ చేయడానికి ఇచ్చిన ఈ అవకాశాన్ని బట్టి మొదటగా వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న పారిశుధ్య, నీటి సరఫరా సమస్యలను, కాలనీలల్లోని సీసీ రోడ్ల పునరుద్ధరణకు,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే ఆర్థిక సదుపాయాలను అందిపుచ్చుకొని నా సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాననే ప్రతిపాదన మేరకు ఆ ప్రాంతంలో హైదరాబాదును తలపించే జల విహార్ ను నిర్మించి,వందల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. మాడల్ కాలనీవాసులకు మాడల్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారం దిశగా నాకుమద్దతుగా నిలిచి ముందుకు నిలబడి నడిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూల శ్రావణ్ కుమార్, గొంతం విజయ, జనగాని సరోజన, నాయని విజయ, లక్ష్మి, బొడ్డు ప్రమీల, ప్రవళిక, నక్క యమున, మంజుల, లత, సుమలత, మూలసావిత్రి, ఉమా, మహమ్మద్సిరాజ్, కల రాజేశ్వరి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# మినీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి: ఎస్బిఐ మేనేజర్ పి దేవేందర్



వెల్దండ డిసెంబర్ 1(వుదయం ప్రతినిధి) ఖాతాదారులు మినీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులకు సులభమైన వేగవంతంగా సేవలను విస్తృతపరచడానికి మినీ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంకు మేనేజర్ పి దేవేందర్ అన్నారు. మండలకేంద్రంలో ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ సమీపంలో రేవల్లి శ్రీను మినీ బ్యాంకు ను మేనేజర్ రి బ్బెన కట్ చేసి ప్రారంభించారు ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. డిప్యూటీ మేనేజర్ శ్రీనివాసరావు బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి మనోజ్ కుమార్ రంగయ్య తోపాటు తదితరులు ఉన్నారు.




# బిజినెస్




## ప్రమాదంలో వోడాఫోన్..




ఇతర నెట్‌వర్క్ లతో పోలిస్తే, జియోలో అన్ని సౌకర్యాలు, ఆఫర్లు ఉంటున్నాయని జనాల నమ్మకం. ముఖ్యంగా నెట్‌వర్క్ విషయంలో జియోను ఎక్కువగా జనాలు ఎంచుకుంటున్నారు. ఏ మూలకు వెళ్లినా సిగ్నల్ తప్పకుండా వస్తుంది. అందుకే సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ జియో జపం చేస్తున్నారు. ఇక ఆ జియో నెట్‌వర్క్ ను తట్టుకునేందుకు ఎయిర్ టెల్, వోడాఫోన్ ఐడియా, అటు బీఎస్ఎన్ఎల్ చాలా కష్టపడాల్సి వస్తోంది. అయినప్పటికీ ఈ ఇతర నెట్‌వర్క్ నుంచి కస్టమర్లను తమ వైపునకు ప్రతినెల లాగేసుకుంటుంది జియో. ఇక తాజాగా అక్టోబర్ మాసం 2025 సంవత్సరంలో కూడా జియో ప్రభంజనం సృష్టించింది. ఈ ఒక్క నెలలో 1.99 మిలియన్స్ మొబైల్ యూజర్లను సంపాదించింది జియో. అంటే దాదాపుగా 19.97 లక్షల మంది కొత్తగా అక్టోబర్ మాసంలో జియోలోకి వచ్చేశారన్న మాట. ఆ తర్వాత ఎయిర్ టెల్ 1.25 మిలియన్స్ తో దూసుకు వెళ్తోంది. అక్టోబర్ మాసంలో ఎయిర్ టెల్ కు 12.52 లక్షల కొత్త యూజర్లు తరలివచ్చారు. అటు %దీ*చీ*% కూడా మంచి పర్ఫామెన్స్ చూపిస్తోంది. అక్టోబర్ మాసంలో 2.69 లక్షల కొత్త యూజర్లను సంపాదించగలిగింది బీఎస్ఎన్ఎల్. అయితే ఈ మూడింటి కంటే చిట్ట చివరన వోడాఫోన్ ఐడియా ఉంది. అక్టోబర్ మాసంలో కొత్త యూజర్లను తెచ్చుకోవడం కాదు, ఉన్న యూజర్స్ ను కోల్పోయింది వోడాఫోన్ ఐడియా. ఈ అక్టోబర్ మాసంలో 20.83 లక్షల మందిని కోల్పోయిందని చెబుతున్నారు. వీళ్లంతా ఎక్కువ శాతం జియోకు వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత ఎయిర్ టెల్, కొంత మందిని ఆకర్షించగలిగిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఇలా తమ యూజర్లను కోల్పోతే, వోడాఫోన్ ఐడియా కంపెనీ మరింత కష్టాల్లో పడే ప్రమాదం పొంచి ఉన్నట్లు చెబుతున్నారు.

## రూ.7 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలకు సిద్ధం



దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో, కార్పొరేట్ సంస్థల నుంచి రుణాలకు గిరాకీ మళ్లీ పెరుగుతోందని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన రెండు త్రైమాసికాల్లో కార్పొరేట్ రుణాల మంజూరులో రెండంకెల వృద్ధి సాధించొచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ సి.శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రూ.7 లక్షల కోట్ల విలువైన కార్పొరేట్ రుణాలను పంపిణీ చేయనున్నామని.. 'వినియోగించని వర్కింగ్ క్యాపిటల్, కాలావధి రుణాలు' ఇందులో కలిసి ఉన్నాయని వివరించారు. పలు ప్రాజెక్టుల రుణాలు కూడా ఇందులో ఉన్నాయని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా నెమ్మదించిన కార్పొరేట్ రుణాలు, జులై-సెప్టెంబరు త్రైమాసికంలో 7.1% వృద్ధి చెందాయి. అక్టోబరు-మార్చిలోనూ ఈ విభాగం రెండంకెల వృద్ధిని సాధించే అవకాశం ఉందని ఎస్‌బీఐ ఛైర్మన్ అంచనా వేశారు. ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడటం వల్ల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు పెరుగుతున్నాయని, త్రైమాసికం వారీగా ఇది అధికమవుతున్న ధోరణి కనిపిస్తోందన్నారు. కాలావధి రుణాల విషయానికొస్తే.. ఇప్పటికే ఆమోదించిన రుణాలను పంపిణీ చేస్తున్నామని, కొన్ని ప్రాజెక్టుల రుణాలు చర్చల్లో ఉన్నాయని తెలిపారు. రుణాల వృద్ధి కోసం, 15% మూలధన లభ్యత నిష్పత్తిని కొనసాగించేందుకు వచ్చే 5-6 ఏళ్లలో బ్యాంక్‌కు ఎటువంటి ఈక్విటీ మూలధనం అవసరం లేదని వివరించారు.

## మరోసారి భగ్గుమన్న బంగారం, వెండి ధరలు.. కళ్లు తేలేస్తున్న వినియోగదారులు



బంగారం, వెండి ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. పసిడి రూ.1.30 లక్షల పైనే పలుకుతుండగా.. వెండి కిలో ధర రూ.1.96 లక్షలు దాటేసింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.660 పెరిగి రూ.1,30,480గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,570గా ఉందని బులియన్ వర్గాలు తెలిపాయి. కిలో వెండి ధర ఏకంగా రూ.4 వేలు పెరిగి రూ.1,96,000గా నమోదైంది. కాగా, అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ నెల పాలసీ కమిటీ భేటీలో వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో బంగారం, వెండికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీంతో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,218 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి సైతం రికార్డు గరిష్ఠానికి చేరి 57.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు 2026లో భారీగా పతనమవుతాయనే చాన్స్ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

## ఫండ్స్‌లో రూ.5000 పొదుపుతో రూ.1 కోటి



దేశీయ మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో రెండు దశాబ్దాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈక్విటీ పథకాల్లో ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ వాల్యూ ఫండ్ ఒకటి. ఈ స్కీమ్‌ను 2004, ఆగస్టు 16వ తేదీన లాంచ్ చేశారు. మార్కెట్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా ఈ స్కీమ్ స్థిరమైన రాబడులు అందిస్తూ తమ ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. ఆస్తుల పరంగా చూస్తే భారత్‌లోని టాప్-10 స్కీమ్స్‌లో ఈ ఐసీఐసీఐ ప్రూ వాల్యూ ఫండ్ ఒకటి. అలాగే ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోలో ఇదే లార్జెస్ట్ ఈక్విటీ ఫండ్. ఈ ఫండ్ లాంచ్ అయి 21 ఏళ్ల 3 నెలల 12 రోజులు పూర్తి చేసుకుంది. అప్పుడు లంప్‌సమ్ పెట్టుబడి పెట్టి ఉంటే 48.5 రెట్లు లాభాలు అందించింది. ఇక నెలవారీగా రూ.5000 చొప్పున సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పొదుపు చేసిన వారికి రూ.1 కోటికి పైగా అందించింది. వాల్యూ మ్యూచువల్ ఫండ్స్ వాల్యూ ఇన్వెస్టింగ్ స్ట్రాటజీ ఫాలో అవుతుంది. ఇందులో భాగంగా ఫండ్ మేనేజర్స్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నప్పుడు వాటిల్లో ఇన్వెస్ట్ చేస్తారు. అలాంటి స్టాక్స్ దీర్ఘకాలంలో మంచి రాబడులు ఇచ్చే అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడ సైతం హైరిస్క్ ఉంటుంది. రిస్కో మీటర్‌లో వాల్యూ ఫండ్స్ వెరీ హై రిస్క్ కేటగిరీలోకి వస్తాయి. లంప్ సమ్ పెట్టుబడిపై లాంచ్ నుంచి ప్రతి ఏడాదికి 20.15 శాతం రాబడి అందించింది. రూ.10 లక్షలు ఇన్వెస్ట్ చేసి ఉంటే రూ.4,98,56,000 అవుతుంది. ఇక 3 ఏళ్లలో 21.23 శాతం, 5 ఏళ్లలో 25.18 శాతం, 7 ఏళ్లలో 19.83 శాతం, 10 ఏళ్లలో 15.76 శాతం, 15 ఏళ్లలో 16.52 శాతం, 20 ఏళ్లలో 17.53 శాతం మేర లాభాలు అందించింది. గత 21 ఏళ్లలో వార్షిక రాబడులు 18.46శాతం మేర రాబడులు ఇచ్చింది. నెల వారీగా రూ.5000 పొదుపు చేసినట్లయితే 21 ఏళ్లలో రూ.12,60,000 పెట్టుబడి అవుతుంది.

## కొత్త రికార్డుల్లో సూచీలు


దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత అంచనాలు, దేశీయంగా కొనుగోళ్ల అండతో బుల్ దూసుకెళ్తోంది. దీంతో సూచీలు కొత్త రికార్డుల్లో పరుగులు పెడుతున్నాయి. సెన్సెక్స్ 86వేల మార్క్ దా 383 పాయింట్లు ఎగబాకి 86,089 వద్ద నిఫ్టీ 108 పాయింట్ల లాభంతో 26,311 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. నిఫ్టీలో ఎస్‌బీఐ, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ రాణిస్తుండగా.. టెక్ మహీంద్రా, టాటా కన్జూమర్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్ ఒత్తిడికి గురవుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ తొలిసారి 60వేల మార్క్ దాటింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.46 వద్ద కొనసాగుతోంది.



రెండో త్రైమాసిక జీడీపీ గణాంకాలు అంచనాలను మించి వెలువడడం, ఈనెల 5న వెల్లడయ్యే ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్షలో 'రేట్ల కోత జరగొచ్చనే అంచనాలు' దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. అటు ఆసియా పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.13శాతం లాభంతో ట్రేడ్ అవుతోంది. జపాన్ నిక్కీ 1.3శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.66శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.23శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభపడ్డాయి. నాస్‌డాక్ 0.65శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.54శాతం, డోజోన్స్ 0.61శాతం మేర పెరిగాయి.

## సచిన్ రికార్డుపై కన్నేసిన కోహ్లీ..

ఏకంగా 70 అవార్డులతో రాంచీ వేదికగా దక్షిణాఫ్రికా, భారత్ మధ్య జరిగిన తొలి వన్డేలో సెంచరీతో విరాట్ కోహ్లీ రెచ్చిపోయిన సంగతి తెలిసిందే. చాలా రోజుల తర్వాత విరాట్ కోహ్లీ ఈ సెంచరీ నమోదు చేసుకొని, విమర్శకుల నోళ్లకు తాళం వేశారు. అంతేకాదు 2027 వన్డే వరల్డ్ కప్ లో తాను ఆడతానని, నన్నెవరూ ఆపలేరనే సంకేతాన్ని బ్యాట్ ద్వారా ఇచ్చారు కింగ్ కోహ్లీ. ఇక ఈ తొలి వన్డేలో విరాట్ కోహ్లీ చేసిన సెంచరీ కారణంగా దక్షిణాఫ్రికాపై భారత్ అఖండ విజయాన్ని నమోదు చేసుకుంది. ఏకంగా 17 పరుగులతో భారత జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో టెస్ట్ సిరీస్ ఓటమి బాధలో ఉన్న భారత అభిమానులకు కాస్త ఊరట లభించింది. రాంచి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా దక్కింది. ఈ తరుణంలో మరో అరుదైన రికార్డుకు విరాట్ కోహ్లీ దగ్గరయ్యాడు. ఇప్పటి వరకు విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ క్రికెట్ లో మొత్తం 70 ప్లేయర్ ఆఫ్ ద అవార్డులు దక్కించుకున్నాడు. మరో ఆరు అవార్డులు సాధిస్తే, సచిన్ టెండూల్కర్ రికార్డులు బద్దలు కొట్టనున్నాడు విరాట్ కోహ్లీ. అటు 664 మ్యాచ్ లు అడిగిన సచిన్ టెండూల్కర్, మొత్తం 76 అవార్డులు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ 554 మ్యాచ్ ల్లోనే 70 అవార్డ్స్ అందుకొని చరిత్ర సృష్టించాడు. వీళ్ళిద్దరి తర్వాత జయసూర్య 58 అవార్డ్స్ తో మూడో స్థానంలో ఉండగా జాక్వేస్ కలీస్ 57 అవార్డులతో నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు రిటైర్మెంట్ ప్రకటించకుండా ఉండి ఉంటే, సచిన్ టెండూల్కర్ రికార్డును కోహ్లీ బద్దలు కొట్టడం గ్యారంటీ అంటున్నారు క్రీడా విశ్లేషకులు.




## 'చాయ్ చేసినంత ఈజీగా'.. కోహ్లీ సెంచరీ !

భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ సాధించాడు. రోజున భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రాంచీ వేదిక మొదటి వన్డే జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో 17 పరుగులతో భారత జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా విరాట్ కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తన 52వ సెంచరీ కూడా ఈ మ్యాచ్ సందర్భంగా పూర్తి చేసుకున్నాడు విరాట్ కోహ్లీ. దీంతో దేశ వ్యాప్తంగా విరాట్ కోహ్లీ ఆట తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. మాజీ క్రికెటర్లు అయితే, విరాట్ కోహ్లీని ఆకాశానికి ఎత్తుతున్నారు. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీ సెంచరీ సాధించడంపై వీరేంద్ర



సెహ్వాగ్ కూడా రియాక్ట్ అయ్యారు. చాయ్ చేసినంత ఈజీగా పరుగులు చేయగలనని విరాట్ కోహ్లీ మరోసారి నిరూపించినట్లు పేర్కొన్నారు. రికార్డులను విరాట్ కోహ్లీ వెంబడించడం కాదు, ఆ రికార్డులే విరాట్ కోహ్లీని చేజింగ్ చేస్తాయని పేర్కొన్నారు వీరేంద్ర సెహ్వాగ్. అదే విరాట్ కోహ్లీ ఆకలి, ఆవేశం అంటూ వ్యాఖ్యానించారు. కింగ్ ఎప్పటికీ కింగ్ అంటూ కితాబ్ ఇచ్చారు. వీరేంద్ర సెహ్వాగ్ ఒక్కడే కాదు సునీల్ గవాస్కర్, మహమ్మద్ కైఫ్ లాంటి ప్లేయర్లు కూడా స్పందించారు. ది గోట్ అంటూ సునీల్ గవాస్కర్ పేర్కొనగా, ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ మహమ్మద్ కైఫ్ వెల్లడించారు. ఇలా ఉండగా దక్షిణాఫ్రికా తో జరిగిన తొలి వన్డే మ్యాచ్ లో టీమ్ ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 349 పరుగులు సాధించింది. ఈ లక్ష్యాన్ని చేదించే క్రమంలో దక్షిణాఫ్రికా బాగానే పోరాడింది. కాని చివరకు 49.2 ఓవర్స్ లో 332 పరుగులు మాత్రమే సాధించి ఓడిపోయింది దక్షిణాఫ్రికా.

## కోహ్లీ ఫ్యాన్ లైఫ్ టైం మూమెంట్



దక్షిణాఫ్రికాతో ఆదివారం రోజున తొలి వన్డే మ్యాచ్ లో భారత జట్టు తలపడిన సంగతి తెలిసిందే. ఈ తొలి వన్డే మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన భారత జట్టు, 17 బంతుల తేడాతో విజయం సాధించింది. ముఖ్యంగా విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో రెచ్చిపోయాడు. రాంచీ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో చాలా కసిగా ఆడాడు విరాట్ కోహ్లీ. దానికి తగ్గట్టుగానే పరుగులు రాబట్టి, సెంచరీ నమోదు చేసుకున్నాడు. 120 బంతులు ఫేస్ చేసిన విరాట్ కోహ్లీ, మొత్తం 135 పరుగులు సాధించగలిగాడు. తన సెంచరీలో ఏడు సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ ఏకంగా 11 బౌండరీలతో రెచ్చిపోయాడు. అయితే, ఈ మ్యాచ్ లో 52వ సెంచరీని కోహ్లీ పూర్తి చేసుకున్నాడు. దీంతో సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇక కోహ్లీ తన శతకాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయంలో ఆసక్తికర సంఘటన జరిగింది. ఉన్నఫలంగా ఓ అభిమాని ప్రేక్షకుల మధ్యలోంచి, దూసుకు వచ్చాడు. కేఎల్ రాహుల్ చూస్తూ ఉండగానే, విరాట్ కోహ్లీ కాళ్ళ పైన పడిపయాడు. వెంటనే సెక్యూరిటీ సిబ్బంది అలర్ట్ అయి, వెంటనే ఆ అభిమానిని అక్కడి నుంచి తీసుకువెళ్లింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. కాగా విరాట్ కోహ్లీ అభిమానికి ఇది లైఫ్ టైం మూమెంట్ అని కొంతమంది కామెంట్స్ చేస్తున్నారు. అభిమానాన్ని ఇలా కూడా చూపించాలా ? ఆటగాడికి ఏదైనా ఆపద జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని మరి కొంతమని నిర్వహిస్తున్నారు. కొంత మంది ఫ్యాన్స్.. కోహ్లీ కోసం ప్రాణాలు కూడా ఇచ్చేస్తారని ఇంకొంత మంది అంటున్నారు.

## ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన ఆండ్రీ రస్సెల్ కేకేఆర్ 'పవర్ కోచ్'గా కొత్త బాధ్యతలు



వెస్టిండీస్ విధ్వంసకర ఆల్‌రౌండర్, కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు వీడ్కోలు పలికాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి కేవలం రెండు వారాల సమయం ఉండగా రస్సెల్ ఈ సంచలన నిర్ణయం ప్రకటించాడు. అయితే, క్రికెటర్‌గా తప్పుకున్నప్పటికీ కేకేఆర్‌తో తన బంధాన్ని కొనసాగించనున్నాడు. జట్టు 'పవర్ కోచ్'గా కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నట్లు వెల్లడించాడు.రస్సెల్ రిటైర్మెంట్ నిర్ణయంపై కేకేఆర్ సహయజమాని, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంతో స్పందించారు. ''అద్భుతమైన జ్ఞాపకాలకు ధన్యవాదాలు ఆండ్రీ. మా జట్టుకు నువ్వో కవచం లాంటివాడివి. కేకేఆర్‌కు నీ సేవలు మరువలేనివి. క్రీడాకారుడిగా నీ ప్రయాణంలో ఇది మరో అద్భుత అధ్యాయం. ఇకపై 'పవర్ కోచ్'గా మా కుర్రాళ్లకు నీ అనుభవాన్ని, శక్తిని పంచుతావని విశ్వసిస్తున్నాను. నీకు పర్పుల్ అండ్ గోల్డ్ జెర్సీ తప్ప మరేదీ సరిపోదు. మజిల్ రస్సెల్ ఫర్ లైఫ్!'' అంటూ షారూఖ్ ట్వీట్ చేశారు.కాగా, ఈ కొత్త బాధ్య తలు చేపట్టే ముందు తాను షారూఖ్‌తో చాలాసార్లు చర్చించినట్లు రస్సెల్ తన వీడియోలో తెలిపాడు. అభిషేక్ నాయర్ నేతృత్వంలోని కొత్త కోచింగ్ బృందంలో రస్సెల్ చేరనున్నాడు. ఈ బృందంలో షేన్ వాట్సన్, టిమ్ సౌథీ కూడా ఉన్నారు. కేకేఆర్ తరపున తన కెరీర్‌లో రస్సెల్ 2,593 పరుగులు చేయడంతో పాటు 122 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలోనే ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# చక్కని ఆరోగ్యం

## బరువు తగ్గాలని డైట్ చేస్తున్నారా?



దానికి అతి ముఖ్యమైన శాస్త్రీయ పద్ధతి క్యాలరీ డెఫిసిట్.ఒక వ్యక్తి శరీరం రోజులో ఖర్చు చేసే క్యాలరీల కంటే తక్కువ క్యాలరీలు ఆహారం ద్వారా తీసుకుంటే, శరీరం నిల్వ ఉన్న కొవ్వును శక్తి కోసం వినియోగించుకుంటుంది. దీన్నే క్యాలరీ డెఫిసిట్ అంటారు. అయితే, ఈ డెఫిసిట్ ఆరోగ్యకరంగా, స్థిరంగా ఉండాలి. లేదంటే శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. శరీర బరువు వారానికి 0.4 నుంచి 0.9 కేజీల మధ్య తగ్గితే మంచిదే. రోజుకు *1 కేజీ హెచ్చుతగ్గులు వచ్చినా భయపడాల్సిన పని లేదు. నీరు, గ్లైకోజెన్, మలినాల వల్ల వస్తాయి. 3-4 వారాల తర్వాత కూడా ఇదే క్రమంలో బరువు తగ్గితే మీరు పాటించే డైట్? సరైనదే. మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య 3-4 గంటలకు సమయంలో కడుపులో ఆకలి తెలుస్తుంది. ఇది సహజం, అలా జరిగితే శరీరం నిల్వ ఉన్న కొవ్వును వాడుతోందని సంకేతం. కానీ చేతులు వణుకడం, తలతిరగడం, చిరాకు, లేదా ఏదైనా తినక పోతే చచ్చిపోతాను అనిపిస్తే డెఫిసిట్ చాలా ఎక్కువైందని అర్థం. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆఫీసు పని, వ్యాయామం, పిల్లలతో ఆటలు అన్నీ సాఫీగా చేయగలగాలి. మధ్యాహ్నం 3 గంటలకే కళ్లు మూసుకుపోతున్నాయి అనిపిస్తే కార్బస్ లేదా శరీరానికి క్యాలరీలు తక్కువయ్యాయని గ్రహించాలి.శరీర బరువులో 5-10 తేడా కనిపించవచ్చు, కానీ 3-4 వారాల్లోనే మళ్లీ పైకి వెళ్లాలి. ఒక్కసారిగా 20-30 బలం తగ్గితే కావాల్సిన దానికంటే తక్కువ తింటున్నారు అని గ్రహించాలి. ఒక్కోసారి చిరాకు లేదా లైట్ ఎమోషనల్ డౌన్ రావచ్చు, కానీ రోజూ ఏడుపు, కోపం, లేదా ఈ డైట్ వల్ల నా జీవితం నాశనమైంది అనే ఆలోచనలు వస్తే డెఫిసిట్ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది.10 నిమిషాల్లో నిద్రపట్టడం, రాత్రి మధ్యలో ఆకలితో మేలుకోకపోవడం, ఉదయం 6-7 గంటలకు సహజంగా కళ్లు తెరుచుకోవడం ఇవన్నీ ఆరోగ్యకరమైన డెఫిసిట్ గుర్తులు.సాయంత్రం 6 గంటలకు ప్రోటీన్ షేక్ తాగాలి అని గుర్తుండటం సహజం.

బరువు తగ్గాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. కానీ చాలామంది త్వరగా తగ్గాలనే ఆత్రంలో శరీరాన్ని శిక్షిస్తారు. రోజుకు 500-1000 క్యాలరీలు తినడం, జిమ్‌లో చచ్చేలా వర్కౌట్, రాత్రిపూట ఆకలితో కళ్లు పడుకోవడం.. ఇవన్నీ మొదట్లో ఫలితాలు చూపిస్తాయి. బరువు తగ్గాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. కానీ చాలామంది త్వరగా తగ్గాలనే ఆత్రంలో శరీరాన్ని శిక్షిస్తారు. రోజుకు 500-1000 క్యాలరీలు తినడం, జిమ్‌లో చచ్చేలా వర్కౌట్, రాత్రిపూట ఆకలితో కళ్లు పడుకోవడం.. ఇవన్నీ మొదట్లో ఫలితాలు చూపిస్తాయి. కానీ చివరికి అలసట, కోపం, హార్మోన్ల గందరగోళం, మళ్లీ బరువు పెరగడం తప్ప శాశ్వత ఫలితం కనిపించదు. క్యాలరీ డెఫిసిట్ పేరుతో చాలా మంది క్రాష్ డైట్ చేస్తున్నారు తప్ప, ఆరోగ్యకరమైన డెఫిసిట్‌లో లేరు. కొవ్వు తగ్గ

## చలికాలంలో ఎండుద్రాక్షలు తింటే..

శీతాకాలపు చలి తెలివైన పోషణను కోరుకుంటుంది, మరియు నానబెట్టిన ఎండుద్రాక్ష (కిస్‌మిస్) అనేది శాస్త్రీయంగా కూడా నిరూపించబడిన ఒక శక్తివంతమైన సాంప్రదాయ ఆహారం. పోషకాలు సమృద్ధిగా ఉన్న ఈ రత్నాలు అవసరమైన ఖనిజాలు యాంటీఆక్సిడెంట్లతో జీర్ణక్రియను పెంచుతాయి, ఎముకలను బలోపేతం చేస్తాయి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని రోజూ తీసుకోవడం స్థిరమైన శక్తికి గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, ఇది మీ చలికాలపు ఆహారంలో ఒక ముఖ్యమైన అదనంగా మారుతుంది.శీతాకాలంలో, చల్లటి ఉష్ణోగ్రతలు, తగ్గిన సూర్యరశ్మి రోజువారీ కార్యకలాపాలలో మార్పుల కారణంగా సమతుల్య పోషణను నిర్వహించడం చాలా అవసరం. నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా కిస్‌మిస్‌ను ప్రతిరోజూ తీసుకోవాలని సాంప్రదాయ పద్ధతులు ప్రోత్సహిస్తాయి, దీనికి ఆధునిక పోషకాహార శాస్త్రం మద్దతు ఇస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ఫైబర్, అవసరమైన ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు సహజ చక్కెరలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలు, జీర్ణక్రియ మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మద్దతు ఇచ్చే పోషకాలను అందిస్తాయి. నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చల్లటి నెలల్లో అనేక ప్రయోజనాలు లభిస్తాయని 'న్యూట్రియంట్స్'లో ప్రచురించబడిన శాస్త్రీయ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన ప్రేగు పనితీరును ప్రోత్సహిస్తుంది. తయారీ సమయంలో నీటిని గ్రహించే నానబెట్టిన ఎండుద్రాక్ష, మృదువుగా మరియు జీర్ణం చేసుకోవడానికి సులభంగా మారుతుంది. దీంతో పోషకాలు మరింత సమర్థవంతంగా గ్రహించబడతాయి. ఎండు



ద్రాక్షలోని కరిగే ఫైబర్ సహజ చక్కెరలు శక్తిని స్థిరంగా విడుదల చేస్తాయి. శీతాకాలంలో మనం ఎక్కువ భోజనం చేసినప్పుడు, ఈ లక్షణం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ఖనిజాలు ఎండుద్రాక్షలో పుష్కలంగా ఉన్నాయి. ఐరన్ (ఇనుము): ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తికి రక్తంలో ఆక్సిజన్ రవాణాకు అవసరం, ఇది శక్తిని నిలబెట్టడానికి అలసటను తగ్గించడానికి సహాయపడుతుంది. కాల్షియం బోరాన్: ఇవి ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బోరాన్ కాల్షియం శోషణ మరియు వినియోగానికి తోడ్పడుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం ఈ ఖనిజాలకు సహజ వనరుగా పనిచేస్తుంది, ఎముకల సాంద్రతకు, కీళ్ల పనితీరుకు మొత్తం రక్త ప్రసరణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.ఎండుద్రాక్షలో ఫినోలిక్ పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఉంటాయి, ఇవి యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి, శరీరానికి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి.

## 2 అరటిపండ్లు చాలు.. గుండె నుంచి బరువు కంట్రోలుకు!


అరటిపండ్లు మార్కెట్‌లో చవకగా అన్ని కాలాల్లోనూ దొరికే సూపర్ ఫుడ్. అయినప్పటికీ వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి చాలామంది పెద్దగా ఆసక్తి చూపరు. అయితే రోజుకు ఒకటి కాదు, రెండు అరటిపండ్లు తినడం వల్ల మన శరీరానికి శక్తి నుండి గుండె ఆరోగ్యం వరకు అనేక అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.తక్షణ శక్తి: అరటిపండ్లు తక్షణ శక్తిని అందించడంలో అగ్రస్థానంలో ఉంటాయి. వీటిలో ఉండే సహజ చక్కెరలు, ఫైబర్, శరీరానికి రోజంతా అవసరమైన శక్తిని అందిస్తాయి. దాంతో అలసటను తగ్గిస్తాయి. అందుకే జిమ్‌కు వెళ్లేవారు, అథ్లెట్లు వ్యాయామానికి ముందు, తర్వాత వీటిని తీసుకోవడానికి ఇష్టపడతారు.గుండె ఆరోగ్యం – జీర్ణక్రియ: రోజుకు రెండు అరటిపండ్లు తినడం వల్ల గుండెకు ఎంతో మేలు జరుగుతుంది. అరటిపండ్లలో ఉండే పొటాషియం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించి, గుండెపోటు, ఇతర గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వీటిలోని అధిక ఫైబర్ కంటెంట్ ఆహారం సులభంగా జీర్ణం కావడానికి



సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యను సమర్థవంతంగా తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతత: అరటిపండ్లు కేవలం శరీరానికే కాదు, మనసుకూ మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ట్రిప్టోఫాన్ అనే పదార్థం మంచి అనుభూతిని కలిగించే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల వచ్చే రక్తహీనత సమస్య ఉన్నవారికి అరటిపండ్లు చాలా మంచివి. వీటిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. మానసిక ప్రశాంతత: అరటిపండ్లు కేవలం శరీరానికే కాదు, మనసుకూ మేలు చేస్తాయి. అరటి పండ్లలోని ట్రిప్టోఫాన్ అనే పదార్థం మంచి అనుభూతిని కలిగించే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల వచ్చే రక్తహీనత సమస్య ఉన్నవారికి అరటిపండ్లు చాలా మంచివి. వీటిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి.

## ఇష్టమని పిస్తా పప్పు ఇలా తిన్నారంటే!

శీతాకాలంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఈ సమయంలో ఆరోగ్య సంబంధిత సమస్యలు దాడి చేస్తాయి. కాబట్టి ఈ కాలంలో వీలైనంత జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అందుకే ఆరోగ్య నిపుణులు శీతాకాలంలో సాధ్యమైనంత ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని చెబుతుంటారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో వేరుశెనగ పప్పు, బాదంతో పాటు పిస్తాపప్పులు తినడం కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే వీటిని మితంగా మాత్రమే తీసుకోవాలి. కొంత మందికి పిస్తా పప్పు విషయంలో కొన్ని అపోహలు ఉంటాయి. వీటిని తినడం వల్ల బరువు పెరుగుతారని అనుకుంటారు. అందుకే పిస్తాపప్పులు తీసుకోవడానికి ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు మాత్రం రోజులో మితంగా పిస్తా పప్పు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అంటున్నారు. డ్రై ఫ్రూట్స్ కోవకు చెందిన పిస్తాపప్పులో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా అధిక ఫైబర్, ప్రోటీన్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా ఇతర ఆహారాలను మితంగా తినేలా చేస్తుంది. ఇవి ఆరోగ్యకరంగా బరువును నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. అంతేకాదు, పిస్తాపప్పులు మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలోని వాపు సమస్యను తొలగించడంలో సహాయపడుతుంది. సాధారణంగా పిస్తాపప్పులను క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ ఆరోగ్య నిపుణులు వాటిని ఎక్కువగా తినకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే వీటిని ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి.



## అబార్షన్ తర్వాత ఈ ఫుడ్స్ తిన్నారంటే..

ప్రతి అమ్మాయికీ మాతృత్వ భావన ప్రత్యేకమైనది. అయితే అందరు ఆడపిల్లలు తల్లులు కావాలని కోరుకోరు. ముఖ్యంగా నేటి తరం యువతులు చాలా మంది కెరీర్ తొలినాళ్లలో పిల్లలను కోరుకోవడం లేదు. వారు జీవితంలో స్థిరపడాలని, వారి స్వంత జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో త్వరగా తల్లి అవడానికి ఇష్టపడటం లేదు. కొన్నిసార్లు గర్భస్రావం స్వచ్ఛందంగా, కొన్నిసార్లు పరిస్థితుల ద్వారా బలవంతంగా అవుతుంది. ప్రతి అమ్మాయికీ మాతృత్వ భావన ప్రత్యేకమైనది. అయితే అందరు ఆడపిల్లలు తల్లులు కావాలని కోరుకోరు. ముఖ్యంగా నేటి తరం యువతులు చాలా మంది కెరీర్ తొలినాళ్లలో పిల్లలను కోరుకోవడం లేదు. వారు జీవితంలో స్థిరపడాలని, వారి స్వంత జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో త్వరగా తల్లి అవడానికి ఇష్టపడటం లేదు. కొన్నిసార్లు గర్భస్రావం స్వచ్ఛందంగా, కొన్నిసార్లు పరిస్థితుల ద్వారా బలవంతంగా అవుతుంది. అబార్షన్ తర్వాత శరీరం కూడా చాలా బలహీనంగా మారుతుంది. మందులు లేదా ఆపరేషన్లు ద్వారా అబార్షన్ చేసినా, అధిక రక్తస్రావం జరుగుతుంది. శరీరం తీవ్రంగా బలహీనపడుతుంది. శరీరంలో ఐరన్ లోపం ఏర్పడుతుంది. మైకం, వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అబార్షన్ తర్వాత.. శరీరం ఆరోగ్యం కోలుకోవడానికి సహకరించే మందులను మాత్రమే వైద్యులు ఇస్తారు. కానీ ఈ పరిస్థితిలో శరీరం, మనస్సు రెండింటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. మెడిసిన్‌తో పాటు ఎలాంటి ఆహారాన్ని తీసుకుంటే సాధారణ జీవితం తిరిగి ప్రారంభమవుతుంది. రోజువారీ ఆహారంలో ఐరన్, విటమిన్ సి కరమైన




అధికంగా ఉండే ఆహారాలు తప్పనిసరిగా ఉండాలి. ఇది సంక్రమణ ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో ఎర్ర రక్త కణాల మొత్తాన్ని పెంచుతుంది. ఖర్జూరం, బాదం, పాల కూర, దుంపలు, క్యారెట్లు, సిట్రస్ పండ్లు, యాపిల్స్ మొదలైన వాటిని తినవచ్చు. అబార్షన్ తరువాత శరీరంలో ఇరన్ లోపం ఏర్పడుతుంది. ఈ సమయంలో ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇది మిమ్మల్ని డిప్రెషన్ నుంచి బయటపడేయడానికి, ఎర్ర రక్త కణాల స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది. ఈ సమయంలో బాదం, అక్రోట్లను అధికంగా తినాలి. అలాగే కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవాలి.

## తినేముందు నిమ్మరసం తాగారంటే.. అనారోగ్యంపై యుద్ధం ప్రకటించినట్టే

జీర్ణ వ్యవస్థ మెరుగ్గా ఉంటేనే ఆరోగ్యం కూడా బాగుటుందని నిపుణులు చెబుతుంటారు. మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో కారణంగా జీర్ణ సంబంధిత సమస్యలు వస్తున్నాయి. భోజనానం చేసే 30 నుంచి 40 నిమిషాల ముందు ఒక గ్లాస్ లెమన్ వాటర్ తాగాలని సూచిస్తున్నారు. ఇలా తాగడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారంగా లభిస్తుందని అంటున్నారు. భోజనానికి ముందు నిమ్మరసం తాగడం వల్ల జీర్ణాశయంలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది, ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. అలాగే, నిమ్మరసం ఆహారం జీర్ణం కావడానికి సహాయపడే జీర్ణ రసాలను ప్రోత్సహిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు కూడా భోజనానికి ముందు నిమ్మరసం తాగాలని నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయ నీరు ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో సహజంగానే తక్కువ ఆహారం తీసుకుంటాం. ఇది ఒకరకంగా బరువు తగ్గడానికి దోహదపడుతుంది. అలాగే నిమ్మకాయ నీరు జీవక్రియను పెంచుతుంది, ఇది



కేలరీలను వేగంగా బర్న్ చేయడంలో ఉపయోగపడుతుంది దీంతో సులభంగా బరువు తగ్గొచ్చు. లెమన్ వాటర్‌ను క్రమంతప్పకుండా తీసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఒత్తిడి, ఆందోళనతో బాధపడుతున్న వారికి బాగా ఉపయోగపపడుతుంది. సాధారణంగా ఒత్తిడి కూడా జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. ఎసిడిటీ సమస్యతో బాధపడేవారు భోజనానికి ముందు నిమ్మరసం తాగడం వల్ల కూడా మేలు జరుగుతుంది. శరీరంలోని ఎసిడిటీని బ్యాలెన్స్ చేయడలో లెమన్ వాటర్ కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. రోగ నిరోధక శక్తికి బలోపేతం చేయడంలో నిమ్మరసం ఉపయోగపడుతుంది. ఇదులోని విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. దీంతో తరచూ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చు. కేవలం కడుపు సంబంధిత సమస్యలు మాత్రమే కాకుండా. చర్మ ఆరోగ్యానని సంక్షించడంలో నిమ్మరసం ఎంతో ఉపయోగపడుతుంది నిమ్మకాయలో ఉండే విటమిన్ సి చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

వృదయం

మంగళవారం, డిసెంబర్ 02, 2025



# సినిమా



## అఖండ 2 అదిరిపోయే బోణీ చేయాలి



డిసెంబర్ నెల వచ్చేసింది. ఏడాదిలో చివరి మంత్ కావడంతో బాక్సాఫీస్ పరంగా ఎలాంటి ఘనమైన బ్లాక్ బస్టర్లు, వీడ్కోలు దక్కుతాయోనని ఇండస్ట్రీ ఎదురు చూస్తోంది. నవంబర్ లో గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, ఆంధ్రకింగ్ తాలూకా లాంటి సక్సెస్ ఫుల్ మూవీస్ ఉన్నాయి కానీ వారాల తరబడి ఉమ్మడి రాష్ట్రాల థియేటర్లను హౌస్ ఫుల్ చేసినవి లేవు. ఒకచోట వసూళ్లు బాగుంటే మరోచోట డల్లుగా కనిపిస్తాయి. కొన్ని ఏరియాలు లాభాలు చూస్తే మరికొన్ని బ్రేక్ ఈవెన్ కష్టమనేలా ఉంటాయి. మళ్ళీ పుష్ప 2, ఓజి, కాంతార 1 రేంజ్ బొమ్మ కోసం ట్రేడ్ ఆసక్తిగా వెయిట్ చేస్తోంది. దానికి శ్రీకారం చుట్టే బాధ్యత అఖండ 2 తాండవం మీదే ఉంది.కంటెంట్ మీద నమ్మకంతో ముందు రోజే ప్రీమియర్లు వేస్తున్నారు. ఏపీ తెలంగాణ వ్యాప్తంగా ఇవి ఉంటాయని నిర్మాత క్లారిటీ ఇచ్చేశారు కాబట్టి ఇవి పరిమితంగా వేస్తారనే టెన్షన్ అభిమానులకు అక్కర్లేదు. డిసెంబర్ 4 రాత్రి థియేటర్ల దగ్గర ఓ రేంజ్ లో హడావిడి ఉంటుంది. అర్ధరాత్రి వచ్చే టాక్ కోసం మూవీ లవర్స్ మాత్రమే కాదు ఇండస్ట్రీ వర్గాలు కూడా ఆసక్తిగా చూస్తాయి. పాజిటివ్ వస్తే చాలు వసూళ్ల విధ్వంసం మొదలైపోతుంది. ఎందుకంటే ఓజి తర్వాత టాలీవుడ్ కు మాస్ బొమ్మ పడలేదు. డిజాస్టర్ టాక్ వచ్చినా సరే మాస్ జాతర రెండు వారాలు స్టాండ్ అయ్యిందంటే కారణం ఆ వర్గం ఆడియన్స్ కరువే. దర్శకుడు బోయపాటి శీను కాన్ఫిడెన్స్ చూస్తుంటే డబుల్ హ్యాట్రిక్ కి శ్రీకారం చుట్టినట్టే ఉంది. కేవలం ఒక డ్యూయెట్ మాత్రమే పెట్టి మిగిలినవన్నీ ఆధ్యాత్మిక గీతాలు కంపోజ్ చేసిన తమన్ ఈసారి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఆడియన్స్ ని రెట్టింపు మెప్పించాల్సి ఉంటుంది.

## ఎట్టకేలకు పెళ్లి చేసుకున్న సమంత-రాజ్ నిడిమోరు..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత డైరెక్టర్ రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకుని అందరికీ షాకిచ్చింది. నేడు కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్‌లో వీరిద్దరు ఒక్కటయ్యారు. ఈ వివాహం అతికొద్ది మంది సమక్షంలో జరిగినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇక ఇందులో సమంత పూర్తిగా రెడ్ కలర్ చీర కట్టుకుని కనిపించి అందరి దృష్టిని ఆకర్షించగా.. రాజ్ అందుకు తగినట్లుగా రెడీ అయ్యాడని తెలుస్తోంది. మొదటి వీరిద్దరు లింగ భైరవ ఆలయంలో స్వామి దర్శనం చేసుకుని పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. ఈ విషయం కాస్త బయటకు రావడంతో అది తెలుసుకున్న వారంతా షాక్‌కు గురవుతున్నారు. మరి కొందరు మాత్రం కంగ్రాట్స్ చెబుతున్నారు. ఇక ఈ విషయాన్ని ఈ జంట త్వరలోనే అధికారికంగా ప్రకటించి సినీ ప్రముఖుల సమక్షంలో రిసెప్షన్ కూడా చేసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, ఇది సమంతకు, రాజ్ నిడిమోరుకు రెండో పెళ్లి కావడం గమనార్హం. ఇప్పటికే రాజ్ శ్యామాలిదేను 2015లో పెళ్లి చేసుకోగా.. వీరికి ఓ కూతురు కూడా ఉంది. ఇక ఇటీవల వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోయినట్లు తెలుస్తోంది. ఇక అప్పటి నుంచి రాజ్ సమంతతో రిలేషన్‌ను కొనసాగిస్తున్నాడు. ఆమెతో ఉంటూ జాగ్రత్తగా చూసుకుంటున్నాడట. ఇన్నాళ్లకు వీరిద్దరు ఎవరికీ తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. ఇక సమంత విషయాని కొస్తే.. ఆమెకి కూడా ఇది రెండో పెళ్లి. 'ఏ మాయ చేసావే' చేసావే సినిమాతో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ వీరి కాపురం ఎక్కువ కాలం నిలవలేదు.

## 'దండోరా' 'పిల్లా'కు భారీ రెస్పాన్స్



ఓ అబ్బాయి అమ్మాయిని ప్రేమించటం కష్టం కాకపోవచ్చు.. కానీ ఆ అమ్మాయి నుంచి ప్రేమ సిగ్నల్ అందుకోవాలంటే మాత్రం నానా తిప్పలు పడాల్సిందే. ఐ లవ్ యూ చెప్పిన తర్వాత ప్రేయసి ఏమంటుందోనని పడే టెన్షన్ మామూలుగా ఉండదు. ఇలాంటి సమయంలో ప్రేమికుడికి ప్రేయసి ఉంటుంది.. ఎలా తుంది. కలిసి తెలియ ఓకే చెప్పేస్తే.. ఎలా అతని మనసు ఊయల ఊగు ఇద్దరు ఎవరికీ కుండా కళ్లతో మాట్లాడుకునే మాటలు, సైగలు చూడచక్కగా ఉంటాయి. ఇంతకీ ప్రేమికుల పయనం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మాత్రం 'దండోరా' సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుండగా.. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా రిలీజైన లవ్ సాంగ్ 'పిల్లా'కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది.

## పెళ్లిపై కాజోల్ వివాదాస్పద కామెంట్స్


బాలీవుడ్ హీరోయిన్లు కాజోల్, ట్వింకిల్ ఖన్నా ఓ టాక్ షోలో హోస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఇందులోకి పలు బాలీవుడ్ సెలబ్రిటీలను పిలిచి సందడి వాతావరణాన్ని నెలకొల్పుతూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇక ఇటీవల జరిగిన ఎపిసోడ్‌లో కాజోల్ పెళ్లిపై పలు కామెంట్స్ చేసి వివాదంలో చిక్కుకుంది. ''పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి. ఇద్దరూ సంతోషంగా లేని పరిస్థితిలో రీన్యువల్ ఆప్షన్ ఉండటం తప్పేం లేదు. నచ్చని వారితో బలవంతంగా జీవించడం ఎందుకు?'' అని



చెప్పడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యాఖ్యలకు ట్వింకిల్ ఖన్నా కూడా మద్దతు పలికినప్పటికీ ఈ షోలో అతిథులుగా హాజరైన విక్కీ కౌశల్, కృతి సనన్ మాత్రం దీన్ని సరైన ఆలోచన కాదని వ్యతిరేకించారు. ప్రస్తుతం కాజోల్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఆమెపై తీవ్రంగా ట్రోలింగ్ మొదలెట్టారు. కాజోల్ వ్యాఖ్యలు వివాహ బంధం విలువను తగ్గించేలా ఉన్నాయని ఇలాంటి ఆలోచనలు సమాజానికే ప్రమాదకరమని ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సెలబ్రిటీలు ఏదైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇక ఇది గమనించిన కాజోల్ ఈ విషయంపై స్పందించింది. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దంటూ క్లారిటీ ఇచ్చింది.

## నేను విజయ్‌కి సలహాలిచ్చే స్థాయిలో లేను

కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ కేరళలో జరిగిన హార్టస్ ఆర్ట్ అండ్ లిటరేటర్ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. ఇందులో పలు ప్రశ్నలు ఎదురవగా.. ఆయన సమాధానాలు చెప్పారు. అంతేకాకుండా కొత్తగా పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి రాబోతున్న విజయ్‌కి ఏమైనా సలహాలు ఇస్తారా? అని యాంకర్ ప్రశ్నించగా.. ఈ విషయంపై స్పందిస్తూ.. ఉనా సోదరుడు విజయ్‌కి సలహాలిచ్చేందుకు ఇది సరైన సమయం కాదు. నేను ఆయనకు సలహాలిచ్చే స్థాయిలో లేను. అతనికి నాకు ఎంతో అనుభందం ఉంది. అనుభవమే అన్నింటి కంటే గొప్ప గురువు, మనుషులు పక్షపాంగా ఉంటారేమో కానీ అనుభవానికి అటువంటి హద్దులు ఉండవు. అనుభవమే అన్ని పాఠాలను నేర్పిస్తుంది'' అని అన్నారు. కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యక్షంగా విమర్శించకపోయినా, పరోక్షంగా విజయ్‌ని రాజకీయ వాతావరణం ఎలా ఉండబోతుందో అప్రమత్రం చేసినట్లుగా అనిపిస్తుంది. అయినా కూడా విజయ్ ప్రతిష్టను దెబ్బతీయకుండా, విమర్శలు చేయకుండా, ఎంతో గౌరవంగా స్పందించడం కమల్ వ్యక్తిత్వాన్ని మరింత ఎత్తులో నిలబెట్టింది. ఈ వ్యాఖ్యలు బయటకు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. కొంతమంది షాక్ అవుతూ కమల్ పరోక్షంగా విజయ్‌కి



'పాలిటిక్స్ ఈజీ కాదు' అని చెప్పారని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఉఇది పెద్దమనిషి చేసిన సాఫ్ట్ వార్నింగ్'' అని వ్యాఖ్యానిస్తున్నారు. సినీ పరిశ్రమలో ఇద్దరూ పెద్ద స్టార్‌లు కావడంతో, రాజకీయ రంగంలో వారు ఎలా ముందుకు వెళ్తారనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. విజయ్ కొత్త పార్టీపై ప్రజలలో భారీ ఆసక్తి ఉండగా, కమల్ హాసన్ నుంచి వచ్చిన ఈ స్పందన రాజకీయ వర్గాల్లో కూడా హాట్ టాపిక్‌గా మారింది.

## అరడజను రిలీజులతో దిల్ రాజు ప్లానింగ్



గత ఏడాది సంక్రాంతికి వస్తున్నాంతో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్, గేమ్ ఛేంజర్ రూపంలో డిజాస్టర్ ఒకేసారి చవిచూసిన దిల్ రాజు బ్యానర్ తర్వాత స్పీడ్ తగ్గించింది. డిస్ట్రిబ్యూషన్ పరంగా యాక్టివ్ ఉన్నప్పటికీ ప్రొడక్షన్ మాత్రం నెమ్మదిగా అడుగులు వేస్తోంది. నితిన్ తమ్ముడు ఊహించని షాక్ ఇవ్వ డం దిల్ రాజుకి పెద్ద స్ట్రోక్. కార్తీ ఖైదీ రేంజ్ లో దీని మీద నమ్మకం పెట్టు కుంటే అంత దారుణంగా పోతుందని ఎక్స్ పెక్ట్ చేయలేదు. దెబ్బకు నితిన్ తోనే అనుకున్న ఎల్లమ్మని పెండింగ్ లో పెట్టి దేవిశ్రీ ప్రసాద్ ని హీరోగా పరిచయం చేయడం దగ్గర ఆగిపోయింది. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ఏడాది ఎలా ఉన్నా 2026లో ఎస్విసి దూకుడు ఓ రేంజ్ లో ఉండబోతోంది. గోవాలో జరుగుతున్న ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొన్న దిల్ రాజు, శిరీష్ మాటలను బట్టి చూస్తే ఇది స్పష్టమవుతోంది. అక్షయ్ కుమార్ హీరోగా సంక్రాంతికి వస్తున్నాం హిందీ రీమేక్ దాదాపు ఫిక్స్ అయిపోయింది. సల్మాన్ ఖాన్ – దర్శకుడు వంశీ పైడిపల్లి ప్రాజెక్టు తాజాగా లాక్ చేశారు. వకీల్ సాబ్ తర్వాత పవన్ కళ్యాణ్ తో మరో మూవీ ట్రై చేస్తున్న దిల్ సోదరులకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టే కనిపిస్తోంది. విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధనతో పాటు ఆశిష్ మూవీ ఒకటి, ఎల్లమ్మ కూడా వచ్చే సంవత్సరమే బాక్సాఫీస్ మీద దాడి చేయబోతున్నాయి. ఇలా మొత్తం అరడజను రిలీజులతో దిల్ రాజు సంస్థ కళకళలాడనుంది. ఎలాగూ డిస్ట్రిబ్యూషన్ కార్యకలాపాలు కొనసాగుతాయి. సంక్రాంతి బరిలో ఉన్న మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు నైజామ్ హక్కు లు దిల్ రాజు ఖాతాలోనే చేరాయి. వేరేవి కూడా ట్రై చేస్తున్నారు. పెద్ద ఎత్తున పెద్దిని తీసుకునే ప్లాన్ లో కూడా ఉన్నారట. మైత్రి ప్రొడ క్షన్ పార్ట్ నర్ కాబట్టి ఏ మేరకు దక్కుతుందో చూడాలి. కన్నడ నుంచి వచ్చిన హోం బాలే, కెవిఎన్ లాంటి సంస్థలు దూసుకుపోతున్న టైంలో దిల్ రాజు లాంటి అగ్ర నిర్మాతలు ఈ మాత్రం పికప్ చేయడం చాలా అవసరం. పెట్టుబడులు వందల కోట్లలో ఉండబోతున్నాయి.

## ఆ ప్రదేశాన్ని తెలుగు వాళ్ళు నాశనం చేస్తున్నారు

టాలీవుడ్ నటులు కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల రాజమౌళి హనుమాన్‌పై చేసిన కామెంట్స్ ఎంత దుమారం రేపాయో ప్రత్యేకంగా చెప్పాల్సి పని లేదు. అలాగే ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హనుమాన్ భక్తులు ఆయనపై విమర్శలు చేశారు. అంతేకాకుండా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా ఈవివాదం ఇంకా కొనసాగుతుండగా.. మరో నటుడు తెలుగు వారి వల్లే ఓ పవిత్ర ప్రదేశం నాశనం అవుతుందని చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. అసలు విషయంలోకి వెళితే.. నటుడు శివాజీరాజా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు చిత్రాల్లో తండ్రి పాత్రల్లో నటిస్తూ తన నటనతో అందరినీ కన్నీరు పెట్టుకునేలా చేస్తున్నారు. ఇటీవల ఓ విలేజీ ప్రేమ కథగా తీసిన 'రాజ్ వెడ్స్ రాంబాయి' చిత్రంలో హీరోగా తండ్రిగా నటించి ప్రశంసలు అందుకున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివాజీ రాజా అరుణాచలం గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. మేము అరుణాచలంకు గత 30 ఏళ్లుగా వెళ్తూనే ఉన్నాం. నాకు అక్కడ భూమి కూడా ఉంది. ఇల్లు కట్టాలని అనుకున్నా సాధ్యపడలేదు. నేను, మా మిసెస్, మా వాళ్లు వెళ్లితే ఎలాంటి హంగులు లేకుండా దండం పెట్టుకుని రావడం మా అలవాటు. నేను, రాజా రవీంద్ర కూడా అక్కడికి రెగ్యులర్‌గా వెళ్తాం. ఈ మధ్య చాలా మంది అరుణాచలం ను ఒక టూరిస్ట్ ప్లేస్‌లా చూస్తున్నారు. ''ఒక్క



సారి వెళ్లి చూద్దాం'', ''వెకేషన్ ట్రిప్ లా చేద్దాం'' అంటూ ఆసక్తితో వెళ్లేవాళ్లు పెరుగుతున్నారు.కానీ వాళ్లు వెళ్లిన తర్వాత అక్కడి వాతావరణం మెల్లగా మారిపోతుంది. రమణాశ్రమం అసలు చాలా సైలెంట్‌గా, ప్రశాంతంగా ఉండే ప్రదేశం. వెంకటేష్, ఇళయ రాజా వంటి వారు కూడా అక్కడికి ప్రశాంతంగా ఉండటం కోసం వచ్చి వెళ్లిపోతారు.

# మన డబ్బులు.....మన లెక్కలు

## సి.ఆర్పి.లకు శిక్షణ కార్యక్రమం




పెండ్లిమర్రి, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) పెండ్లిమర్రి మండలంలో వెలుగు కార్యాలయం లో మన డబ్బులు మన లెక్కలు కింద మొదటి విడత 10 వి. ఓ లలో సి.ఆర్. పి..లను గర్తించి సీఐ.ఆర్. పి.లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఈఆర్పి ద్వారా త్వరలో మన డబ్బులు మన లెక్కలు యాప్ విడుదల చేయడం జరుగుతుంది. ఈ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులు యాప్ ద్వారా తమ వ్యక్తిగత సమాచారం వారి లెక్కలు చూసుకొన వచ్చును. సభ్యులకు ఈ యావ్ ద్వారా ఎలా లెక్కలు చూసుకోవచ్చు అనే విషయం పై సిఆర్పి లకు శిక్షణ ఇచ్చారు. వీరు ఒక సిఆర్పి 10 సంఘాలకు అవగాహన కలిగిస్తారు. అనంతరం పెండ్లిమర్రి గ్రామంలో మన డబ్బులు మన లెక్కల పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం బాలస్వామి, లీగల్ కంప్లైన్స్ కోఆర్డినేటర్ గంగరాజు మండల సమాఖ్య కోశాధికారి లక్ష్మీ కేశవ వెలుగు సీసీ లు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, నాగభూషణం మరియు రామ నాగయ్య మండల సమాఖ్య అకౌంటెంట్ తులసి, వివోఏ లు పాల్గొన్నారు.

# యువతకు ఎయిడ్స్ పై అవగాహన అత్యవసరం




కడప, డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) ప్రపంచ హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ దినోత్సవం డిసెంబర్ 1 సందర్భంగా కడప నగర శివారులోని రిమ్స్ హాస్పిటల్లో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్మవ్యాధుల విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ, ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని అన్నారు. అసురక్షిత శృంగారం, కలుషితమైన నీడిల్స్ మరియు సిరింజిల వినియోగం, హెచ్ఐవి సోకిన రక్తం ఎక్కించడం, అలాగే ప్రసవ సమయంలో తల్లి నుండి బిడ్డకు ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అనుమానం ఉన్న వారు తగిన పరీక్షలు చేయించుకొని ఏఆర్టి ఏ ఆర్ టి చికిత్సను వెంటనే ప్రారంభించాలన్నారు. ఎయిడ్స్ ఇప్పుడు మరణశాసనం కాదని, దీర్ఘకాలిక వ్యాధిగా పరిగణించి సరైన ఏఆర్టి మందులు వాడటం ద్వారా ఆరోగ్యంగా సాధారణ జీవితాన్ని గడపవచ్చని డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. రోగుల పట్ల వివక్షను పూర్తిగా పోగొట్టాలని, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా ఏఆర్టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ, ఖరీదైన ఏఆర్టి మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, గత సంవత్సరాలతో పోలిస్తే హెచ్ఐవి కేసులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. మందుల వాడకంతో రోగులు దీర్ఘాయుష్షుతో సాధారణ మనిషిలా జీవించగలుగుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో చర్మవ్యాధుల విభాగానికి చెందిన డాక్టర్ నరోత్తం రెడ్డి, విజయ్ కుమారి, సురేష్, పీజీ వైద్యులు, నర్సులు, ఏఆర్టి సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావైద్యుడు, మైదుకూరు మున్సిపల్ మాజీ చైర్మన్ డా.రంగ సింహ మృతికి రెడ్యం సంతాపం.



మైదుకూరు, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) నీతి,నిజాయితీ, నిబద్ధత కు పర్యాయ పదం డా.రంగ సింహ కొనియాడిన రెడ్య%శీ%. మైదుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ ప్రజా వైద్యులు, మైదుకూరు మున్సిపాలిటీ మొదటి చైర్మన్ డాఎంచక్రవరం రంగ సింహ(80) అనారోగ్యంతో మరణించారు. మైదుకూరు లోని డా.రంగ సింహ స్వగృహం లో ఆయన మృత దేహం పై సోమవారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కు డా.రంగ సింహ పర్యాయ పదం అని, రోగులు అర్ధ రాత్రి, అపరాత్రి వచ్చినా వారికి అందుబాటులో ఉన్న ప్రజా వైద్యుడు, గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చిర కాలంగా వారి కుటుంబం నాకు ఆప్తులుగా ఉండేవారన్నారు. మున్సిపల్ చైర్మన్ గా డా.రంగ సింహ పోటీ చేసినప్పుడు ఆయన గెలుపు కోసం ప్రతి వార్డులో గడప గడపకు వెళ్ళి ప్రచారం చేశానని రెడ్య%శీ%ను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, స్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్ధించినట్లు రెడ్య%శీ% తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ న్యాయవాది, ప్రముఖ న్యాయవాది వెల్లాల జ్వాలా నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# యస్.పీ.జి.చర్చ్ తిరుణాల ఏర్పాట్లను పరిశీలించిన...సిఐ హేమ సుందర్,ఎస్.ఐ. తిమోతి



కలసపాడు, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) కలసపాడులోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ పేతురు%ఉ% పరిశుద్ధ పౌలు చర్చి 138 వ వార్షికోత్సవం (తిరునాళ్ళు) డిసెంబర్ 2, 3వ తేదీలలో జరగనున్నందున సంబంధిత తిరుణాలకు పెద్ద సంఖ్యలో భక్తులు భారీ సంఖ్యలో రానున్న నేపధ్యంలో సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ ఎస్.ఐ. తిమోతి,తన సిబ్బందితో వచ్చి తిరుణాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, తాగునీటి సౌకర్యం, బారికేడ్లు, తెలుగు గంగ కాలువ దగ్గర బారికేడ్లు, జాయింట్ వీల్, అంగళ్లు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర సమస్యలపై , కమిటీ బృందం మరియు సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్.మహేశ్వర ప్రసాద్ , తనిఖి చేశారు,



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి : అసంక్రామిత వ్యాధుల 4.0 క్యాన్సర్ సర్వే 18 సంవత్సరములు పైబడిన వారందరికీ ఖచ్చితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయాలనీ తెలిపారు,అనంతరం ల్యాబ్ లో పరిక్షల వివరాలను అరా తీశారు,స్టాక్ రిజిస్టర్ ,చెక్ చేశారు,ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగైన సేవలు అందించాలని ,రోగ నిర్ధారణ పరిక్షలు ఖచ్చితంగా చేయాలనీ తెలిపారు. .ఆసుపత్రిలో మందుల కొరత రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు.. సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్.రఘుగారు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం,ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ,దద్దుర్లు ఏర్పడుతాయి,వారం,పది రోజుల తరువాత జ్వరం తలనొప్పి,కండరాల నొప్పులు,జీర్ణసమస్యల రూపంలో ఇన్ఫెక్షన్ బయటపడుతుంది,సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే తీవ్రశ్వాస సంబందిత సమస్యలు వస్తాయని దీనిని యాంటి బయాటిక్స్ ద్వారా చికిత్స అందించవచ్చునని, ఈ వ్యాధిపట్ల ప్రజల్లో అవగాహనా కల్పించాలన్నారు
ఈ కార్యక్రమములోఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్ , స్టాఫ్ నర్సు ల్యాబ్ టెక్నిశియన్ ఫార్మసిస్ట్ డేటా ఎంట్రి ఆపరేటర్ మరియు ప్రోజేక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అనూస్, కలర్స్ స్కిన్ కేర్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాల




కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా స్కిన్ పరీక్షల నిర్వహిస్తూ లేజర్ ట్రీట్మెంట్ లు చేస్తున్న అనూస్, కలర్స్, స్కిన్ కేర్ సెంటర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలైన అనూస్, కలర్స్, స్కిన్, హెయిర్ ప్లాంటేషన్ సెంటర్ల పేరుతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా సెంటర్స్ ఏర్పాటు చేసుకొని అర్హత లేనటువంటి స్కిన్ డాక్టర్లు చే వైద్యం నిర్వహిస్తూ, ఎలాంటి అర్హత లేనటువంటి డాక్టర్లచే ఎయిర్ ప్లాంటేషన్ చేస్తున్నారని దీనివల్ల అనేక సైడ్ ఎఫెక్ట్స్ ప్రజల ఆరోగ్యాల దెబ్బతిన్న సందర్భాలు అనేకం వారు ఆవేదన వ్యక్తం చేశారు, స్కిన్ ఎయిర్ ట్రీట్మెంట్ పేరుతో వారి వద్దకు వెళ్ళిన ప్రజల నుండి లక్షలకు లక్షలు వసూలు చేస్తూ వాటి ద్వారా సోషల్ మీడియాలో మహిళలతో అర్ధనగ్నంగా, అశ్లీలంగా ప్రకటనలు ఇస్తూ ఉన్నది లేనట్టుగా అసత్య ప్రకటనలతో ప్రజలను ఆకర్షిస్తూ మోసం చేస్తూ లక్షలకు లక్షల దండుకుంటున్నారని డబ్బులు కట్టలేనటువంటి వారికి వివిధ కౌన్సిలింగ్ ల రూపంలో ఈఎంఐ ద్వారా అప్పులు ఇప్పిస్తామని స్కిన్ అండ్ ఎయిర్ సమస్యలతో వచ్చేవారిని అప్పుల పాలు చేస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్నారని వారు మండిపడ్డారు వైద్యం కోసం వెళ్లినవారు వైద్యం వలన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినప్పుడు మాకు వైద్యం వద్దంటూ విరమించుకున్నప్పటికీ ఈఎంఐ నెల నెల అమౌంటు అకౌంట్ లో కట్ చేస్తా ఉన్నారని ఇది దుర్మార్గమన్నారు అనూస్ కలర్స్ స్కిన్ అండ్ ఎయిర్ ప్లాంటేషన్ అనుమతి లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వాటి పైన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇదే అదునుగా అనూస్ కలర్స్ స్కిన్ సెంటర్లో అడ్డు అదుపు లేకుండా లక్షల్లో దోచుకుంటున్నారని, ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మొద్దు నిద్రను విడనాడి ఈ పైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలను అప్పులపాలు చేయడమే కాకుండా వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న అనూస్ కలర్స్ స్కిన్ సెంటర్లను సీజ్ చేసేంతవరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారి హెచ్చరించారు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, నైక్ నగర్ నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ .

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 102 ఫిర్యాదులు.



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి : ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యలు వినతులు స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని. ఆలూరు దగ్గర ఉన్న అరికెర జిల్లా పరిషత్ హై స్కూల్లో డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 1 లక్ష, 95 వేలు మరియు ఆదోని దగ్గర ఉన్న ఆరెకల్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తిరుపతిలో ట్రైనింగ్ ఇప్పించి రూ. 80 వేలు తీసుకొని దయాకర్ మరియు ఇద్దరు వ్యక్తులు కలిసి మోసం చేశారని ఆలూరు కు చెందిన అంజలి ఫిర్యాదు చేశారు. నాకు తెలియకుండా నా 2 ఎకరాల 80 సెంట్ల పొలాన్ని ఆన్ లైన్ లో ఎక్కించుకొని , నా సంతకం కాని , నా కుమారుని సంతకాలు గానీ లేకుండానే అధికారులతో కలిసి నా తమ్ముడు చిన్న తిరుపాలు మోసం చేశాడని వెల్దుర్తి కి చెందిన చిన్న పుల్లయ్య ఫిర్యాదు చేశారు. అబ్దుల్ గఫర్ ఖాన్ అనే వ్యక్తి స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని చెప్పి రూ. 50 వేలు తీసుకొని మోసం చేసి డబ్బులు ఇవ్వడం లేదని కర్నూల్, కృష్ణానగర్ కు చెందిన నాయుడు ఫిర్యాదు చేశారు.నా 10 ఎకరాల పొలంలో నవభారత్ పామాయిల్ మొక్కలు నాటుదాం అని చెప్పి ఏజెంట్ గా పని చేస్తున్న గొల్ల రమేష్ ఒక మొక్క కు రూ. 200 ప్రకారం మొత్తం రూ. లక్ష రూపాయలు తీసుకొని ఇంతవరకు మొక్కలు నాటలేదు, అమౌంట్ తిరిగి ఇవ్వడంలేదని న్యాయం చేయాలని గూడూరు మండలం, చనుగొండ్ల గ్రామానికి చెందిన గుడిసె గుంటప్ప ఫిర్యాదు చేశారు.
నేను దివ్యాంగుడిని, నాకు వ్యాపారం చేసుకోవడానికి లోన్ ఇప్పిస్తానని ఆధార్ కార్డు, ఫోటోలు తీసుకొని, 80 వేల విలువగల మొబైల్ ను నా పేరు మీద రియాజ్ అనే వ్యక్తి తీసుకుని మోసం చేశాడని, అడిగితే ఎవరికి చెప్పుకూడదని బెదిరిస్తున్నాడని , ఈ యం ఐ కట్టడం లేదని, అయితే రికవరి ఏజెంట్ మాత్రం నాకు వచ్చే పింఛన్ డబ్బులు 8 నెలల నుండి కంతులు కట్టించుకుంటున్నాడని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన రజాక్ భాష ఫిర్యాదు చేశారు. నకిలీ విద్యార్హత , ఫ్యామిలీ మెంబర్స్, సర్టిఫికెట్స్ కి సంబంధించి భాగ్యవతి అనే మహిళ మరో వ్యక్తి తో కలిసి మోసాలకు పాల్పడుతోందని వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు , గణేష్ నగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, రామకృష్ణ, రమేష్, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

# ప్రళయం వచ్చినా ఒకటి వ తేదీ పెన్షన్ ఆగదు.

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.




ఆత్మకూరు రూరల్ సంగం డిసెంబర్ ఒకటవ తేదీ వుదయం ప్రతినిధి సంగం మండలం లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గాంధీ జనసంఘం లో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఇన్ని అవాంతరాలు వచ్చినా ఎంత ప్రళయం వచ్చిన ఒకటే తేదీ పెన్షన్లు పంచడం అనేది ఖచ్చితంగా జరుగుతుందని ఆయన తెలియజేశారు. అలాగే పేదల సేవలో ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన సంఘం మండలం గాంధీ జన సంఘం లో అధికారులతో కలసి పర్యటించారు. వర్షం సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ ఇంటింటికి పోయి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అలాగే ప్రజల యొక్క యోగ క్షేమాలు తెలుసుకుంటూ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.అలాగే గాంధీజనసంఘంలో రూ. 15లక్షలు రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలో మృతదేహం...



ప్రొద్దుటూరు,డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరులోని రామేశ్వరం రోడ్డు బుశెట్టి కళ్యాణ మండపం వద్ద డ్రైనేజీలో మృతదేహం బయటపడింది. సోమవారం ఉదయం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు క్లీన్ చేస్తుండగా బయటపడింది. మృతదేహం గుర్తు పట్టడానికి వీలు లేనంతగా మారిపోయింది. అయితే మృతదేహం తన భర్త నరసింహులు దని ఉమాదేవి తెలిపింది. దీనిపై వన్ టౌన్ పోలీసులు విచారణ చేపట్టారు.

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం



అమరావతి డిసెంబర్ 1 వుదయం ప్రతినిధి సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హెూటల్ లో డిసెంబర్ 1, 2 తేదీల్లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025' లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు. భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. తెలుగు సినిమా – గ్లోబల్ బ్రాండ్:మంత్రి కందుల దుర్గేష్మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, హిందీ తర్వాత భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20% వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్ లు, సలార్, ఓజీ' వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథాకథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు. చేశాయన్నారు. తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పునరుద్ధరణ:మంత్రి కందుల దుర్గేష్భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్‌గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ సిటీలు, ఆధునిక స్టూడియోలు, డబ్బింగ్ మరియు రీ–రికార్డింగ్ సౌకర్యాలు నిర్మించే వెంచర్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని భరోసానిచ్చారు. షూటింగ్‌ల కోసం ప్రభుత్వ, బహిరంగ ప్రాంతాల్లో అనుమతులు వేగంగా, పారదర్శకంగా, అవాంతరాలు లేకుండా లభిస్తాయని వెల్లడించారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది రివార్డ్ ఇచ్చేలా ప్రత్యేకంగా రూపొందించబడిందని, స్టూడియోలు, సపోర్ట్ సర్వీసులలో పెట్టే పెట్టుబడులకు పోటీతత్వ ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. అదే విధంగా కేవలం ఉద్యోగాల కల్పనకే పరిమితం కాకుండా నిజమైన 'నాలెడ్జ్ ఎకానమీ'ని నిర్మించడానికి, గ్లోబల్ థింకర్స్ మరియు ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము ఉత్సాహంగా పనిచేస్తున్నామన్నారు. ఈ క్రమంలో మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ రంగంలో అధిక–విలువైన మేధో సంపత్తిని ఆకర్షించి తమ సృజనాత్మక అవుట్‌పుట్ ప్రపంచ స్థాయిలో పోటీపడేలా, దక్షిణ భారతీయ కంటెంట్‌ను ప్రపంచానికి పరిచయం చేసే గేట్‌వేగా ఉండాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ వేదికగా వెల్లడించారు. సుస్థిరమైన, పారదర్శకమైన, వ్యాపార అనుకూలమైన పరిపాలన ఏపీ వ్యవస్థకు పునాది అని బాధ్యతాయుతమైన తమ విజన్ ను నమ్మే ప్రతి పెట్టుబడిదారుడికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు కల్పిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. భారతీయ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగాన్ని %వి%100 బిలియన్ల స్థాయికి చేర్చడంలో కలిసి పనిచేద్దామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ లో భాగంగా మత్రి కందుల దుర్గేష్ ఉదయం సీఐఐ అధికారి సంజయ్ కత్యానీతో భేటీ అయ్యారు. అనంతరం ప్రస్తుత ఏఐ యుగంలో మీడియా %ఔ% ఎంటర్‌టైన్‌మెంట్ రంగం యొక్క భవిష్యత్తు వృద్ధికి రోడ్‌మ్యాప్‌ను రూపొందించే ప్రతిష్టాత్మక చర్చలో సీఐఐ జాతీయ మండలి సభ్యులు రాజన్ నవాని తో పాటు సోనీ ఎంటర్ టైన్ మెంట్ బిజినెస్ హెడ్ నచికేత్ పంత్వైద్య, ఐబీడీఎఫ్ సెక్రటరీ జనరల్ అవినాష్ పాండే, షెమారో ఎంటర్ టైన్ మెంట్ సీఈవో హిరెన్ గడా, రేడియో మిర్చి సీఈవో యతీష్ మెహ్రిషి, జేడబ్ల్యూ మారియట్ వ్యవస్థాపకులు, సీఈవో బిరెన్ ఘోష్ లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మంత్రి దుర్గేష్, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట లు కలిసి యూట్యూబ్(ఇండియా) ఎండీ గుంజన్ సోనితో కలిసి చర్చించారు. సినిమా రంగ మౌలిక సదుపాయాల బలోపేతంపై క్యూబ్ సినిమా ఫౌండర్ సెంథిల్ కుమార్, కేంద్ర సమాచార, ఫిల్మ్, బ్రాడ్ కాస్టింగ్ జాయింట్ సెక్రటరీ డా. అజయ్ నాగభూషణ్, భారతీయ నటులు, నిర్మాత ప్రొసెంజిత్ ఛటర్జీ, స్టోరీ రైటర్, ప్రొడ్యూసర్ కె. రవి, ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అభయ్ కుమార్ సిన్హా తదితర ప్యానలిస్ట్ లకు టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట ఫీచర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా బేసిక్ ప్లై స్టూడియో, పాప ఫిల్మ్ ఎంటర్ టైన్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, పిక్చర్ పర్ ఫెక్ట్, రాలెట్టా, కల్పవన స్టూడియోస్ ప్రతినిధులతో, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ ఇండస్ట్రీస్ సెక్రటరీ జనరల్ అనిల్ పాద్వాల్, ఇమాజికా వరల్డ్ సీఈవో ధిమంత్ భక్షి, డొమెస్టిక్ బిజినెస్ అండ్ మైస్, థామస్ కుక్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఆమన్ మహజన్ తదితర ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయిన రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు.

# హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవద్దు

## ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడి, జీవితకాలం పెంపొందించుకోండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి


కర్నూలు డిసెంబర్ 01 వుదయం న్యూస్ ప్రతినిధి : హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని, ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడడం ద్వారా జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే – 2025 సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో హెచ్.ఐ.వి ఇన్సిడెంట్ లు 0.57 శాతం ఉన్నాయన్నారు.. 7 వేల మంది ఏ.ఆర్.టి. మందులు వాడుతున్నారన్నారు.. హెచ్.ఐ.వి కి సంబంధించి మంచి మందులు వచ్చాయని అవి వాడినట్లయితే సాధారణ జీవితం గడపవచ్చునన్నారు.. హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితుల పట్ల సమాజంలో ఎలాంటి వివక్ష, అపోహలు లేకుండా ప్రతి ఒక్కరూ మానవీయతతో వ్యవహరించాలన్నారు.. హెచ్ఐవి పాజిటివ్ వచ్చే అవకాశం ఉందనే వారు ఖచ్చితంగా టెస్ట్ లు చేయించుకోవాలని , ప్రారంభ దశలోనే గుర్తించట్లయితే వెంటనే ట్రీట్మెంట్



తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ జాఫ్రుల్లా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఎడ్నమ్మ సేవలో ఎడ్వర్డ్.

## జాతీయ స్థాయిలో ఎఎంసి ఫౌండేషన్ సేవలు విస్తృతం.









ఆత్మకూరు డిసెంబరు 1వ తేదీ వుదయం ప్రతినిధి ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సమాజంలో పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సంస్థ చైర్మన్ ఎడ్వర్డ్ సమాజ సేవలో భాగంగా అవసరమైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థిక సహాయం అందించడం, ప్రతి నెలా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా అనేక కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఎడ్వర్డ్ మాట్లాడుతూ"ప్రజలకు సేవ చేయాలని, ఆకలితో బాధపడే వారి పక్కన నిలవాలని నానమ్మ పేరు మీదే ఈ సంస్థను స్థాపించాను" అని తెలిపారు. 2008లో తండ్రి పరిసిపోకు సుందర్ రావు మరియు కుటుంబ సభ్యులతో కలిసి స్థాపించిన ఈ ఫౌండేషన్ ఆత్మకూరులో ప్రారంభమైన సేవా కార్యక్రమాలను అంచెలంచెలుగా నెల్లూరు జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా విస్తరించింది. నాలుగేళ్ళ క్రితం పరిసిపోగు సుందర్ రావు పరమపదించిన తరువాత, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో చిన్న వయసులోనే ఫౌండేషన్ బాధ్యతలను ఎడ్వర్డ్ స్వీకరించారు. తెలుగు రాష్ట్రాలకు మాత్రమే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా సేవా కార్యక్రమాలను ప్రారంభించి అందరి ప్రశంసలు,మన్ననలు అందుకున్నారు. నూతన చర్చిల నిర్మాణం, అర్ధాంతరంగా ఆగిపోయిన చర్చిలను ఆర్థిక వెనులుబాటు కల్పించి చర్చిలను పూర్తి చర్చిలనుచేయించడం, నీటి వసతి లేని చర్చలకు, గిరిజన ప్రాంతాలలో బోరుబావులను వేయించి అక్కడి వారి వేయించిదాహార్తిని తీరుస్తున్నారన్నారు. పేద విధవరాండ్లకు కుట్టుమిషన్ల పంపిణీ, మహిళలకు చేతివృత్తుల్లో శిక్షణ, చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం. దుప్పట్ల పంపిణీ పాస్టర్స్ కు బట్టలు పంపిణీ చీరల పంపిణీ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు సంస్థ ద్వారా జరుగుతున్నాయన్నారు. ఈ సేవలలో ఎడ్వర్డ్ సతీమణి కూడా లక్షలాది రూపాయల సొంత నిధులను అందిస్తూ, ఆయనతో కలిసి కార్యకలాపాలకు బలంగా తోడ్పాటునిస్తున్నారు. ఆకలితో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు నిరంతరం అందిస్తూ, ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు "నేనున్నాను" అని ముందుకు వచ్చి సహాయం చేస్తున్న ఎడ్వర్డ్ సేవలు గత 18 సంవత్సరాలుగా నిరంతరం కొనసాగుతూ సమాజంలో మానవత్వానికి మారుపేరుగా నిలుస్తూ పేదల్లో వెలుగులు నింపుతున్నాయి. సమాజ సేవ చేయడమే జీవిత ధర్మంగా భావించి నిరంతరం సేవా పథంలో ముందుకు సాగుతున్న.
ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ చైర్మన్ మర్చిపోకు ఎడ్వర్డ్ మనందరం అభినందిద్దాం.

# ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

## తొండూరు డాక్టర్ ఆరిఫుల్లా

తొండూరు డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎయిడ్స్,హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలని,అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేస్తారన్నారు. మనం రోగిన ఆదరించాలని రోగాన్ని తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయమ్మ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటైన్ ఆఫీసర్ మల్లయ్య సూపర్‌వైజర్ శశికళ,ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.




# ఎయిడ్స్ దినోత్సవ" అవగాహన ర్యాలీ :




కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూలు , బి–క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో సోమవారం నాడు ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం" సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగ నిరోధక శక్తిని దెబ్బ తీస్తుందని, తద్వారా వ్యాధి గ్రస్తులు జలుబు , పొడి దగ్గు , గొంతు నొప్పి, జ్వరం, తదితర అంటురోగాల బారిన పడతారని , హెచ్ఐవి వైరస్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన ర్యాలీలో ఎయిడ్స్ అవగాహన నినాదాలు ( ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, సోమేష్, సుజాత, చిన్న మల్లేశ్వరుడు, ఉల్గోజి రావు, జసింత మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ సంస్థల అధిక వడ్డీల నుండి పేద మహిళలను, ప్రజలను కాపాడాలని.

## మైక్రో ఫైనాన్స్ సంస్థలను నియంత్రించమని కోరుతూ కలెక్టర్ కి వినతి–ఐద్వా



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూల్ నగరంలో పేదల నివసించే బుధవారపేట, వీకర్ సెక్షన్ కాలనీ, భగత్ సింగ్ నగర్, లేబర్ కాలనీ జోహారాపురం షరీన్ నగర్ అమీర్ హైదర్ ఖాన్ నగర్ కల్లూరు ఇతర పేదలు నివసించే ప్రాంతాలలో నగరం లోని అనేక కాలనీలలో రోజు వారి పనుల మీద జీవించే పేద మహిళలను లక్ష్యంగా చేసుకొని మైక్రో ఫైనాన్స్ సంస్థలు అధిక వడ్డీలు వసూలు చేస్తూ పేదల కుటుంబాలను పీల్చి ఎప్పి చేస్తున్నాయి అని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల మరియు ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల అరుణ రాష్ట్ర నాయకులు ఎన్.అలివేలు నగర అధ్యక్షులు కుమారి ఓల్డ్ సిటీ కార్యదర్శి పద్మ నాయకులు పర్వీన్ కలిసి కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ సంస్థలు మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి, వారి అవసరాన్ని బట్టి రుణాలు ఇస్తున్నారు. ఉదాహరణకు స్పందన, సిరి, మూల షేర్ పెట్టుబడి మైక్రో ఫైనాన్స్ సంస్థలు పేదల కాలనీ తమ అడ్డాలుగా మార్చుకుంటున్నాయ బుధవారపేటకు సంబందించిన రాణి అనే ఒక మహిళకు స్పందన అనే మైక్రోఫైనాన్స్ సంస్థ రూ. 75,000లు ఋణంగా తీసుకుంది. నెలకు రూ. 4,820 ల చొప్పున 28 నెలలు చెల్లించాలి. 28 నెలలకు రూ. 1,34,960/–లు అవుతుంది. మూడు రూపాయలు వడ్డీ పడుతుంది. అప్లికేషన్ ఫీజు రూ. 2,000/–లు అదనంగా కట్టించుకుంటారు. 10 మంది మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. గ్రూపు మొత్తానికి కలిపి రూ. 7,50,000/– లు రుణంగా ఇస్తారు. పదిమంది సభ్యుల నుండి రూ. 20,000/– డిపాజిట్ గా తమ దగ్గర ఉంచుకుంటారు. ఈ రకంగా రోజువారి కూలీ పని మీద జీవించే మహిళలను లక్ష్యంగా చేసుకొని పదిమంది మహిళలకు ఒక గ్రూపు చొప్పున ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు చొప్పున లోను ఇచ్చి వారి నుండి విపరీతంగా వడ్డీ వసూలు చేస్తున్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థల యొక్క ఈ వడ్డీ ఆగడాలను కోరుచున్నామనీ తెలిపారు. లేనిపక్షంలో మహిళలందరినీ కలుపుకొని ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. కలెక్టర్ విచారణ చేసి మైక్రో ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పుస్తక ఆవిష్కరణ



కర్నూలు డిసెంబర్ 1 వుదయం న్యూస్ ప్రతినిధి : వికలాంగుల హక్కుల చట్టం – 2016 మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమాలు – 2023 తెలుగు మరియు ఇంగ్లీషు కు సంబంధించిన పుస్తక ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజువల్లి చాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కర్నూలు జిల్లా శాఖ ప్రెసిడెంట్ వీరేష్ ,గిరి బాబు మరియు శైలజ స్టేట్ ఉమెన ప్రెసిడెంట్ వారి బృందం జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ ఆవరణలో సర్ లుయిస్ బ్రైలీ విగ్రహం స్థాపించడానికి అవసరమైన స్థలం అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ వారి కార్యాలయం పరిసరాలలో కేటాయించినట్లు అయితే జనవరి 4న లోగా విగ్రహాన్ని స్థాపించటానికి కావలసిన ఏర్పాట్లు చేసుకుంటామని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సామాజికవేత్త డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో కర్నూలు విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ మరియు ఏడి డిజేబుల్ ఫాతిమా రయిస్ పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్

## టూ టౌన్ సిఐ సదాశివయ్య

ప్రొద్దుటూరు, డిసెంబర్ 01, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు టూ టౌన్ పి.ఎస్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారికి టూ టౌన్ సీఐ సదాశివయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో



గతంలో క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో ఉన్న వారికి సి.ఐ సదాశివయ్య ఆదివారం రాత్రి కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తన తో జీవించాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.